## కొండచరియలు విరిగిపడి 200 మంది దుర్మరణం

విరిగిపడి 200 మందికి పైగా మరణించారు. మృతుల్లో సుమారు 70 మంది చిన్న పిల్లలు ఉండటం అందరినీ కలిచివేస్తోంది. గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేల బలహీనపడిందని, దీంతో మైనింగ్ సాగుతున్న సమయంలో ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయని కాంగో మైనింగ్ శాఖ వెల్లడించింది. సుమారు 100 మీటర్ల వెడల్పున మట్టి, రాళ్లు గని కార్మికులపై పడటంతో వారు అక్కడికక్కడే సజీవ సమాధి అయ్యారు. అయితే, ప్రస్తుతం ఈ మైనింగ్ ప్రాంతం ఎం23 తిరుగుబాటు దళాల ఆధీనంలో ఉంది. దీంతో సహాయక చర్యలు చేపట్టడం ప్రభుత్వానికి, అంతర్జాతీయ సంస్థలకు కష్టతరంగా మారింది. తిరుగుబాటు దళాలు కేవలం ఐదుగురు మాత్రమే చనిపోయారని చెబుతున్నప్పటికీ.. స్థానిక కార్మికులు మాత్రం తాము స్వయంగా 200 పైగా మృతదేహాలను వెలికితీసినట్లుగా సాక్ష్యాలు చెబుతున్నాయి. రుబాయా ప్రాంతం ప్రపంచంలోనే అత్యంత కీలకమైన కోల్టన్ నిక్షేపాలకు ప్రసిద్ధి. ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వాడే కోల్టన్ ఉత్పత్తిలో 15 శాతం ఇక్కడి నుంచే లభిస్తుంది. కాగా, ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. సరిగ్గా నెల రోజుల క్రితం జనవరిలో జరిగిన ఇలాంటి ప్రమాదంలోనే సుమారు 200 నుంచి 400 మంది మరణించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా, తిరుగుబాటు దళాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మైనింగ్ ఎంతోమంది ప్రాణాలను బలితీసుకుంటోందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఇరాన్ ఇప్పుడు రెండు యుద్ధాలు ఎదుర్కొంటోంది

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్న వేళ ఆయన ఢిల్లీలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తమ దేశం రెండు యుద్ధాలను ఎదుర్కొంటోందన్నారు. ఒకటి అమెరికా, ఇజ్రాయెల్‌తో సైనిక ఘర్షణ కాగా, రెండోది నకిలీ వార్తలతో జరుగుతున్న యుద్ధమని పేర్కొన్నారు. ఇరాన్ ప్రజలు పాలన మార్పు కోరుకుంటున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ ఫేక్ న్యూస్ యుద్ధం సైనిక ఘర్షణ కన్నా పెద్దదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సందర్భంలో ఆయన సంచలన కామెంట్స్ చేశారు. భారత్‌తో పాటు చైనా అంతర్జాతీయంగా శక్తిమంతమైన దేశాలుగా ఎదగకుండా అడ్డుకోవడానికే అమెరికా తమ దేశంతో ఘర్షణ పడుతోందని ఆరోపించారు. భవిష్యత్తులో భారత్, చైనా, రష్యా, అమెరికా ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాలుగా ఉంటాయని అబ్దుల్ మజీద్ అన్నారు. అయితే, భారత్ లేదా చైనా తనతో సమానమైన శక్తులుగా మారడాన్ని అమెరికా సహించలేకపోతోందని, అందుకే యుద్ధాలను ప్రేరేపించి తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికా, ఇజ్రాయెల్ అని, తాము కేవలం ఆత్మరక్షణకే పరిమితమయ్యామని అబ్దుల్ మజీద్ స్పష్టం చేశారు. 'దాడిని ప్రారంభించింది అమెరికానే కాబట్టి, దాన్ని ముగించాల్సిన బాధ్యత కూడా ఆ దేశానిదే. వారు దాడులు ఆపితే, మేం కూడా ఆపుతాం' అని ఆయన తెలిపారు.

## మమ్మల్ని యుద్ధంలోకి లాగొద్దు

దౌత్య యుద్ధానికి దారితీస్తున్నాయి. మరో యుద్ధంలోకి తమ దేశాన్ని లాగవద్దని, శాంతిని కోరుకుంటున్నందుకు తమపై ఆంక్షలు విధించడం సరికాదని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పెయిన్‌తో వాణిజ్య సంబంధాలను తెంచుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, సాంచెజ్ ఈరోజు జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై యుద్ధం ప్రకటిస్తున్న వారి లక్ష్యాల్లో స్పష్టత లేదని, స్పెయిన్ ఎన్నడూ ఇలాంటి రక్తపాతాన్ని కోరుకోలేదని ఆయన పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు యుద్ధాన్ని ఆపాలని పలు దేశాలు చేసిన తీర్మానాల తర్వాతే తాము ఈ డిమాండ్ చేస్తున్నామని గుర్తుచేశారు. ఒక దేశం చేసే చట్టవిరుద్ధమైన చర్యలకు మరో దేశం అదే స్థాయిలో స్పందించడం వల్ల మానవాళికి భారీ విపత్తులు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మండలి చైర్మన్‌పై మంత్రులు, టీడీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన అవమానకరం

బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి మేరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పట్ల మంత్రులు, టీడీపీ సభ్యులు అమానవీయంగా, అవమానకరంగా ప్రవర్తించారని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించాల్సింది పోయి కులం, మతం పేరుతో లక్ష్యంగా చేసుకోవడం చట్టసభల సంస్కృతికి విరుద్ధమన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని స్పష్టమైందని ఆరోపించారు.

## ఆయన చేసిన పాపాలే శాపంగా మారాయి

లడ్డూ నెయ్యి వ్యవహారంపై శాసనమండలిలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి కొనుగోలు చేసి దోపిడీకి పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. సీబీఐ చార్జిషీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో హిందూమత విధ్వంసానికి కుట్ర చేశారని వ్యాఖ్యానించారు. 59 లక్షల 71 వేల కేజీల కల్తీ నెయ్యి కొనుగోలు చేసింది ఎవరో చెప్పాలని మంత్రి ఆనం డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న సమయంలో శ్రీవారి సొమ్ము దోచుకుని ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ విషయంలో వైసీపీ నేతలు మహాపాపం చేశారని మంత్రి ఆనం వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తిరుమల లడ్డూ కల్తీ అంశంపై ఈరోజు జరిగిన చర్చ సందర్భంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ సున్నితమైన అంశంపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రభుత్వం తరఫున ప్రకటన చేసేందుకు సిద్ధమవగా, ప్రతిపక్ష వైసీపీ సభ్యులు తీవ్రస్థాయిలో అడ్డు తగిలారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందనే విషయం దర్యాప్తు సంస్థల నివేదికల్లో స్పష్టంగా ఉందని, అప్పటి ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి తమకు అనుకూలమైన వారికి టెండర్లు కట్టబెట్టిందని మంత్రి ఆనం ఆరోపించారు.

## మండలి చైర్మన్‌ను అవమానించడం దారుణం

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న మండలి చైర్మన్‌కి మతం, పార్టీ ఆపాదిస్తూ మాట్లాడిన సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని, సభలో అడుగుపెట్టకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఇన్నాళ్లు దేవుడిని రాజకీయాల్లోకి లాగి ఆలయ ప్రతిష్టను మసకబార్చిన కూటమి నాయకులు.. మాట్లాడాల్సిన సబ్జెక్టుని పక్కన బెట్టి శాసనమండలి చైర్మన్‌ని చర్చలోకి లాక్కురావడమే కాకుండా ఆయన్ను కులమతాల పేరుతో కించపరచడం దారుణమని ఆయన ఆక్షేపించారు. రాజ్యాంగ వ్యవస్థలో ఈరోజును చీకటిరోజుగా చూడాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రెస్‌మీట్‌లో ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:కల్తీ నెయ్యి పేరుతో టీటీడీ నిధుల దోపిడీకి పాల్పడిన హెరిటేజ్ అంశం మండలిలో చర్చకు రావడంతో దానికి సమాధానం చెప్పలేక సభలో లేని వైఎస్ జగన్, మండలి చైర్మన్లు క్రిస్టియన్లు అని మాట్లాడుతూ సభను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత హేయమైన చర్య. పైగా మీ నాయకుడు జగన్ అంటూ మండలి చైర్మన్‌కు పార్టీని ఆపాదించి అవమానించారు. ఇది దారుణం.

## వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సీరియస్

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు పాల్గొనడం లేదు. ఈ వ్యవహారంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండానే జీతాలు తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు. అయితే, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన జీతాన్ని తీసుకోవడం లేదని స్పీకర్ వెల్లడించారు. కేవలం గవర్నర్ ప్రసంగం రోజున సభకు హాజరైనంత మాత్రాన అది పూర్తిస్థాయి హాజరు కిందకు రాదని ఈ సందర్భంగా స్పీకర్ స్పష్టం చేశారు. సభకు వరుసగా 65 రోజుల పాటు హాజరుకాని సభ్యులకు నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా స్పీకర్ హెచ్చరించారు. అలాగే సభలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో చట్టాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ స్పీకర్‌ను కలిసి సంప్రదిస్తానని ఆయన తెలిపారు. ఇక జగన్ మోహన్ రెడ్డి కోరుతున్న ప్రతిపక్ష హోదా గురించి ప్రస్తావిస్తూ.. నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వడం జరగదని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరోసారి తేల్చి చెప్పారు.

## పర్యవేక్షణ కోసం మూడంచెల వ్యవస్థ ఏర్పాటు

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ కార్యాలయాల్లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తామని ప్రకటించింది. అదే సమయంలో, గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను 'స్వర్ణ గ్రామం', 'స్వర్ణ వార్డు' కార్యాలయాలుగా మారుస్తూ శాసన మండలిలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. బుధవారం శాసన మండలిలో ఈ బిల్లు ఆమోదం సందర్భంగా రాష్ట్ర స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడారు. ఈ కొత్త కార్యాలయాల ద్వారా 'స్వర్ణాంధ్ర' సాధనకు కృషి చేస్తామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## నాకు స్పీకర్ నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు

అనర్హత పిటిషన్లకు సంబంధించి తనకు ఎలాంటి నోటీసులు అందలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. స్పీకర్ నుంచి తనకు వ్యక్తిగతంగా నోటీసులు అందలేదని వెల్లడించారు. నోటీసులు రేపు అందే అవకాశం ఉందని అన్నారు. అయితే రేపో ఎల్లుండో తాను నేరుగా తన అభిప్రాయాన్ని స్పీకర్‌కు తెలియజేస్తానని అన్నారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన హోలీ వేడుకల్లో దానం నాగేందర్ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ఆయన కాసేపు హోలీ ఆడారు. అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో ఆయన అనర్హత పిటిషన్ అంశంపై మాట్లాడారు. తన చిన్ననాటి రోజులు గుర్తుకు వచ్చి యువతతో డ్యాన్స్ చేశానని తెలిపారు. పార్టీ ఫిరాయింపులు అంశంలో భాగంగాఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై స్పీకర్ చేపట్టిన విచారణపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు.

# రాష్ట్రంలో టీనేజీ ప్రెగ్నెన్సీలు 8.8 శాతం ఉన్నాయి

పని చేసే వ్యక్తుల సంఖ్య భారీగా పడిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2047కి 23 శాతం వయసు మీరిన వారుంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 20 నెలల కాలంలో సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగ కల్పన, వైద్య, విద్య తదితర కీలక రంగాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. కేవలం 20 నెలల్లోనే రాష్ట్రంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని సీఎం అధికారికంగా ప్రకటించారు.

ఉద్యోగాల కల్పనలో దూకుడు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, వివిధ పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని గణాంకాలతో సహా వివరించారు. అలాగే మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కలిపి 30,500 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను కల్పించి మాట నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీని కూడా నియమించినట్లు వెల్లడించారు.

మళ్లీ వెలుగులోకి ఏపీ బ్రాండ్

గత ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ సీఎం, 2019-24 మధ్య కాలంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ఆ సమయంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల వల్ల 913 కంపెనీలు మూతపడ్డాయని ఆర్బీఐ నివేదికే స్వయంగా వెల్లడించిందని సభ దృష్టికి తెచ్చారు. గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు చిరునామాగా ఉన్న ఏపీని, ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా మారుస్తున్నామని చెప్పారు. కేవలం 26 కొత్త పాలసీలతో వేగంగా అనుమతులు ఇస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన సదస్సులో ఏకంగా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా భవిష్యత్తులో 16 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.

రాష్ట్రానికి అంతర్జాతీయ సంస్థలు

ఎన్డీఏ కూటమి పాలనపై నమ్మకంతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయని చంద్రబాబు తెలిపారు. గూగుల్, టాటా-టీసీఎస్ వంటి దిగ్గజాలు విశాఖకు వచ్చాయని, త్వరలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లకు శంకుస్థాపన చేయబోతున్నామని ప్రకటించారు. అలాగే ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్, టాటా సంస్థ ద్వారా రూ.6 వేల కోట్ల పెట్టుబడితో మరో యూనిట్ రాబోతోందని చెప్పారు. పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం ఉద్ఘాటించారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఎకోసిస్టమ్, విశాఖలో ఐటీ హబ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువత నైపుణ్యాలకు పదును పెడుతున్నామని అన్నారు.

వైద్యం - పర్యాటకం

రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదని, అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుందని స్పష్టత ఇచ్చారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు కనీసం భూమిని కూడా చూపించలేకపోయారని విమర్శించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ఇక పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, సూర్యలంక, గండికోట వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

ఎక్సైజ్ ప్రక్షాళన

గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని సీఎం మండిపడ్డారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ విచారణ జరుపుతోందని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం పారదర్శక విధానంతో అంతర్జాతీయ బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. విద్యా రంగంలోనూ తెలుగు భాషను కాపాడుకుంటూనే, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

కానీ అక్కడ 100 రోజులు దాటినా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, నిబంధనల ప్రకారం మళ్లీ ఈ బిల్లు అసెంబ్లీకి వచ్చింది. మండలి తిరస్కరించినా, పక్కన పెట్టినా సభలో మళ్లీ ఆమోదించుకునే అధికారం మనకు ఉంది" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాల చరిత్రను ప్రస్తావిస్తూ.. 1996లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచే ఫ్యాక్షన్‌పై యుద్ధం ప్రకటించారని లోకేష్ గుర్తుచేశారు. 2004 తర్వాత వైఎస్ హయాంలో ఏకంగా 164 మంది టీడీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు గురైన వారి పిల్లలు మళ్లీ ఫ్యాక్షన్ బాట పట్టకుండా.. వారికి మంచి భవిష్యత్తును ఇచ్చేందుకు ఎన్టీఆర్ స్కూళ్లలో చదివించి ప్రయోజకులను చేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ.. 2022 జనవరి 12న హత్యకు గురైన బీసీ నేత తోట చంద్రయ్య ఉదంతాన్ని లోకేష్ వివరించారు. జై జగన్ అంటే వదిలేస్తామని చెప్పినా చంద్రయ్య లొంగలేదు, భయపడలేదని గుర్తుచేశారు. అటువంటి వీర కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవడం మన బాధ్యత అని. అందుకే ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని మంత్రి ప్రకటించారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ కోసం నిలబడిన కుటుంబాలకు అండగా ఉండాలని లోకేష్ సభా సభ్యులను కోరారు. దీనిని 2025 సెప్టెంబర్ 27న అసెంబ్లీలో ఆమోదించి మండలికి పంపామని, 100 రోజులు దాటడంతో మళ్లీ బిల్లు అసెంబ్లీకి వచ్చిందని స్పష్టం చేశారు.

# దేవుడిపై భక్తి ఉన్నవారు ఇలా చేస్తారా?

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలిసి కూడా ఆరోపణలున్న వ్యక్తినే టీటీడీ చైర్మన్‌గా నియమించి ఆలయ ప్రతిష్ట, పవిత్రతను చంద్రబాబు కాలరాశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు హయాంలోనే టీటీడీ ల్యాబ్ నాణ్యత లేదంటూ తిరస్కరించిన నెయ్యి ట్యాంకర్లు తిరిగి టీటీడీకి రావడం.. రిజెక్ట్ చేసిన వాటిని అంగీకరించి, అనుమతించడం.. తిరుమల లడ్డూ తయారీలో వాడడం.. ఇదే విషయాన్ని సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో స్పష్టం చేయడం ఆందోళనకరమన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయ దుమారం రేపుతూ.. నెయ్యి ధరల విషయంలో తప్పుడు ప్రచారం చేసి లాభాలు ఆర్జించడం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు. దేవుడిపై భక్తి ఉన్న వారు ఎవరైనా ఇలా చేస్తారా? అని సీఎం చంద్రబాబు నిలదీశారు. ఆలయాల పవిత్రత, భక్తుల విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వాల తొలి బాధ్యత అని గుర్తు చేశారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని చంద్రబాబుకు హితవు పలికారు. టీటీడీ నిర్వహణలో చంద్రబాబు సర్కార్ తీరును సాక్ష్యాధారాలతో ఎండగడుతూ తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ బుధవారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే..

### దేవుడిపై బాబుకు భక్తి, శ్రద్ధ, భయం లేదని మరోసారి రుజువైంది..

దేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు కలియుగ ప్రత్యక్ష దైవం, శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న తిరుమల, తిరుపతి ఆలయాల నిర్వహణ, పరిపాలన అత్యంత పవిత్రమైన బాధ్యత. అది అత్యంత నిష్టతో చేయాల్సిన బాధ్యత. అలాంటి టీటీడీ చైర్మన్ పదవిలో నిష్కళంక వ్యక్తిత్వం, అచంచల భక్తి, నిబద్ధత, నిష్ట కలిగిన వారే ఉండాలి. కానీ చంద్రబాబు ఈ పవిత్రమైన స్థానాన్ని స్వార్థ రాజకీయాలకు వేదికగా మార్చారు. ఆలయ ప్రతిష్టను మంటగలిపేలా వ్యవహరించారు. ఒక బాధిత మహిళ చంద్రబాబు గారికి లేఖ రాస్తూ.. ప్రస్తుత టీటీడీ చైర్మన్ తనను మోసం చేశాడని, తన జీవితంతో ఆడుకున్నాడని, ఏ చిన్న పని కోసం ఆడవారు వచ్చినా వారిని ఇబ్బంది పెడతారంటూ ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. బాధ్యత ఉన్న వ్యక్తిగా చంద్రబాబు గారు ఈ ఫిర్యాదుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి, ఇన్ని రకాల ఆరోపణలు ఉన్నాయని తెలిసి కూడా, విచారణ, చర్యలన్నవి పూర్తిగా పక్కనపెట్టి, అతన్నే టీటీడీ చైర్మన్‌గా నియమించి, ఆలయ ప్రతిష్ట, పవిత్రతను కాలరాశారు. దేవుడి పట్ల భక్తి ఉన్నవారు ఎవరైనా ఇలా చేస్తారా? ఆలయ పవిత్రతను కాపాడాలన్న ఉద్దేశం ఉంటే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారా? చంద్రబాబుకు భక్తీ లేదు.. శ్రద్ధ అంతకన్నా లేదు. దేవుడిపట్ల భయం కూడా లేదని మరోసారి రుజువైంది. ఈ రకంగా చంద్రబాబు తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో తప్పు చేసి, దాన్ని వేరొకరిమీదకు నెట్టి, మళ్లీ దానిమీద రాజకీయ దుమారం రేపుతూ, ఆ నెయ్యితోనే స్కాంలు చేస్తున్నారు. మరోవైపు 2014--19 మధ్య టీటీడీ నెయ్యి కొనుగోలు ధర దాదాపుగా రూ.278-- రూ.330 ఉంది. 2019--24 మధ్య కూడా నెయ్యి సగటు రేటు దాదాపుగా అంతే ఉంది. చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా ఉంటూ, నెయ్యి విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తూ, దానిపై రాజకీయ దుమారం రేపుతూ.. తన హెరిటేజ్‌కి చెందిన మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఇందుపూర్ డెయిరీకి కిలో నెయ్యి రూ.658లకు 2025లో అమ్ముకునేందుకు కట్టబెట్టి, లాభాలు ఆర్జిస్తూ, స్కాంలు చేస్తూ టీటీడీకి నెయ్యి సరఫరాను తన సొంత ఆదాయ మార్గంగా మార్చుకున్నారు. ఆలయాల నిర్వహణలో చంద్రబాబుకు భక్తి లేదు.. శ్రద్ధ లేదు.. నిష్ట లేదు.. నిజాయితీ అంతకన్నా లేదనడానికి ఇది మరొక ఉదాహరణ. లడ్డూలో వాడే నెయ్యి విషయంలోనూ చంద్రుబాబుది అదే నిర్లక్ష్యం. నెయ్యి క్వాలిటీ(నాణ్యత) బాగోలేదని ఈ చంద్రబాబు గారి హయాంలోనే టీటీడీ ల్యాబ్ తిప్పి పంపినా.. మళ్లీ అవే క్వాలిటీ లేని నెయ్యి ట్యాంకర్లు ఆయన హయాంలోనే వేరే వారి పేరిట తిరిగి టీటీడీకి రావడం.. ఆయన హయాంలో వచ్చిన అవే ట్యాంకర్లను టీటీడీ అంగీకరించి, అనుమతించడం.. తిరుమల లడ్డూ తయారీలో వాడడం.. ఇదే విషయాన్ని సీబీఐ--ఎసిట్ మొదటి ఛార్జిషీటు 64, 91 పేజీల్లోనూ, ఫైనల్ ఛార్జిషీటు 44వ పేజీలోనూ చాలా స్పష్టంగా చెప్పింది. చంద్రబాబుకు దేవుడి పట్ల భక్తీ లేదు.. ఆలయాల నిర్వహణపట్ల శ్రద్ధ అంతకన్నా లేదనడానికి ఇది మరొక ఉదాహరణ.

# డాక్టర్ దీపిక మృతిపై జ్యుడిషియల్ విచారణ జరపాలి

ఆమె తండ్రి కోదండరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సచివాలయంలో నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనితలను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతూ.. 'రాత్రి విధులకు వెళ్లిన నా కుమార్తె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో తోటి విద్యార్థులు, మరికొందరిపై మాకు అనుమానాలున్నాయి. ఫిబ్రవరి 5న పోస్టుమార్టం నిర్వహించినా ఇప్పటివరకు నివేదిక ఇవ్వలేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. దీపిక మరణానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.50 లక్షల పరిహారం అందించాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వినతిని సావధానంగా విన్న ముఖ్యమంత్రి, మంత్రులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. "గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్, ఆసిప్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు అడ్రస్ లేని కంపెనీలా? యువతకు ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు భూములిస్తే తప్పేంటి?" అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యర్థి పక్షాన్ని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో ఐటీ శాఖ పద్దులపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ.. 99 పైసలకే (రూపాయికి) భూమి కేటాయింపులపై టీమ్-11 తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. కేవలం రాజకీయ విద్వేషంతోనే మంచి కంపెనీలపై బురదజల్లుతున్నారని, కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. ఐదేళ్లలో ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశాన్ని ఒక సవాలుగా తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్ల విలువైన 52 ఎంవోయూలు కుదుర్చుకున్నామని, తద్వారా 2.3 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ టాటా నానో ఫ్యాక్టరీ కోసం రూపాయికే భూమి ఇచ్చి, తద్వారా భారీ ఆటోమొబైల్ ఎకో సిస్టమ్‌ను ఎలా సృష్టించారో.. అదే స్ఫూర్తితో ఏపీలోనూ 'లిఫ్ట్' పాలసీని తీసుకొచ్చామన్నారు. టాప్-500 కంపెనీలు వచ్చి భారీగా ఉద్యోగాలు ఇస్తే ఉచితంగానైనా భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. గత ప్రభుత్వం ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ఒక యుద్ధమే చేసిందని మంత్రి ధ్వజమెత్తారు. 2014-19 మధ్య చంద్రబాబు కృషితో విశాఖకు వచ్చిన ఒక ఫార్చ్యూన్-500 కంపెనీపై ఆనాడు వైసిపి నేతలు పార్లమెంటులో చేసిన నిరాధార ఆరోపణల వల్ల.. సదరు కంపెనీ సీఈవో తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. గత ఐదేళ్లలో ఒక్క ఐటీ కంపెనీకి కూడా ఇన్సెంటివ్స్ ఇవ్వకుండా టెర్రరిజాన్ని తలపించేలా పాలన సాగించారని ఆరోపించారు.

# అది ఒక కులంపై మరో కులం చేసిన దాడి

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కరణం ధర్మశ్రీ నివాసంలో జరిగిన ఈ 'బ్రేక్ ఫాస్ట్ మీటింగ్'లో గుడివాడ అమర్నాథ్ వంటి కాపు నేతలతో కలిసి ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అక్రమ కేసులు, అరెస్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియాతో అంబటి రాంబాబు మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గుంటూరులోని తన నివాసంపై జరిగిన దాడిని స్వయంగా చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారని ఆయన ఆరోపించారు. టీవీ ఛానళ్లలో లైవ్ వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, పోలీసుల సమక్షంలోనే ఈ దౌర్జన్యం జరిగిందని మండిపడ్డారు. కేవలం దైవకృప వల్లే తాను ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు. ఈ దాడిని ఒక కులం మరో కులంపై చేసిన దాడిగా ఆయన అభివర్ణించారు. సమాజంలో కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రభుత్వం ఏం సాధించాలనుకుంటోందని ప్రశ్నించారు. గతంలో వంగవీటి రంగాను కూడా పోలీసుల సహకారంతోనే చంపారని, ఇప్పుడు తన విషయంలోనూ అదే పునరావృతమవుతోందని ధ్వజమెత్తారు. లోకేశ్ 'రెడ్ బుక్' బెదిరింపులకు తాము భయపడబోమని, అక్రమంగా తనను 18 రోజులు జైల్లో పెట్టారని గుర్తు చేశారు. తన జైలు శిక్ష సమయంలో ఉత్తరాంధ్ర నేతలు తన కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. ఎర్ర బుక్కులు, పిచ్చి బుక్కులకు తాము భయపడబోమని చెప్పారు. కాపులను బీసీల్లో చేరుస్తామని గతంలో ఇచ్చిన హామీని చంద్రబాబు తుంగలో తొక్కారని, కాపుల కోసం ఉద్యమించిన ముద్రగడను వేధించారని విమర్శించారు. పవన్ కల్యాణ్ కూటమిలో ఉన్నంత మాత్రాన కాపులందరూ మీ వైపు ఉన్నారనుకోవడం భ్రమ అని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు పతనం మొదలైందని, ఈ దాడులకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తన ఇంటిపై దాడిని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మానిటర్ చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. పోలీసుల సాక్షిగా తన ఇంటిపై దాడి జరిగిందన్నారు. కులాలను రెచ్చగొట్టి ఏం సాధించాలనుకుంటున్నారు? అని ప్రశ్నించారు. భగవంతుడి దయ వల్ల తనను చంపలేదు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖలో కాపు నేతల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. విశాఖలోని కరణం ధర్మశ్రీ నివాసంలో విశాఖ కాపు నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఇటీవల పరిణామాలపై కాపు నేతలు చర్చించారు. అలాగే, కూటమి ప్రభుత్వ అక్రమ కేసులు, అరెస్టులపై కాపు నేతలు చర్చించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి విశాఖ జిల్లా కాపు నేతలు పాల్గొన్నారు. అనంతరం, మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ..'టీడీపీకి చెందిన వారు నా ఇంటిపైకి వచ్చారు.. కులం పేరుతో దూషించారు. కులాలను రెచ్చగొట్టి ఏం సాధించాలనుకుంటున్నారు?.

# ఈ కాలం బిహార్ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుంది.

కేంద్ర మంత్రి అమిత్ షా అభివర్ణించారు. నితీశ్ జాతీయ రాజకీయాల్లోకి తిరిగి రావడాన్ని అమిత్ షా స్వాగతించారు. రాజ్యసభ స్థానానికి ఇవాళ నితీశ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో నితీశ్ వెంటే అమిత్ షా ఉన్నారు. దీనిపై అమిత్ షా మాట్లాడుతూ.. 'ఇవాళ రాజ్యసభ స్థానానికి బిహార్ సీఎం కూడా నామినేషన్ దాఖలు చేశారు. నితీశ్ కుమార్ 2005 నుంచి ఇప్పటి వరకు బిహార్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన పదవీకాలం నిజంగా గొప్పది. ఈ కాలం బిహార్ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుంది. ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి వంటి పదవుల్లో సుదీర్ఘ రాజకీయ జీవితం కొనసాగించినా ఆయనపై ఏ మచ్చా పడలేదు. ఆయన జీవితం మొత్తం స్వచ్ఛంగా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 సంవత్సరాల కాలంలో నితీశ్ కుమార్ బిహార్ అభివృద్ధిలో అన్ని విధాలుగా ముఖ్యమైన పాత్ర పోషించారు. మోదీ ప్రారంభించిన ప్రతి కార్యక్రమం బిహార్ ప్రజలకు చేరేలా నితీశ్ నాయకత్వం పనిచేసింది. ఇప్పుడు ఆయన మరోసారి రాజ్యసభ సభ్యుడిగా ఢిల్లీకి తిరిగి వస్తున్నారు. నేను, ఎన్డీఏ మిత్ర పక్షా నేతలు అందరమూ ఆయనకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నాం' అని అన్నారు. బిహార్‌లో రాజకీయంగా అనేక మార్పులు చోటుచేసుకోనున్నాయి. బీజేపీపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. నితీశ్ కుమార్‌పై బీజేపీ కుయుక్తులు చేసిందని ఆరోపించారు. '2025 సే 30 ఫిర్ సే నితీశ్' అనే ఎన్నికల నినాదానికి విరుద్ధంగా వ్యవహరించిందని అన్నారు. 'బీజేపీ, ఎన్డీఏ మిత్ర పక్షాలు కుయుక్తులు, కుతంత్రాలను వాడి, మొత్తం వ్యవస్థను వాడుకుని ఎన్నికలు ఎలా నిర్వహించాయో తెలుసు. అప్పుడే నితీశ్ కుమార్‌ను బీజేపీ హైజాక్ చేసిందని చెప్పాం. ఆయనను మళ్లీ సీఎం కుర్చీలో కూర్చోనివ్వరని తెలిపాం. ఆయన ఆ కుర్చీలో 6 నెలలకంటే ఎక్కువ ఉండరని మేము చెప్పాం' అని తెలిపారు. 15 శాతం ఎన్ఆర్ఐ కోటాను తీసుకువచ్చి ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు తేడా లేకుండా చేసిందన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అక్రమాలు జరిగాయన్నారు. వచ్చే రెండేళ్లలో పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే కూటమి హయాంలో ప్రతీ మెడికల్ కాలేజీలో అదనంగా 11 మెడికల్ సీట్లను ఇస్తామన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులోకి ఉచితంగా 70 శాతం ఓపీ సేవలను కూడా తీసుకువస్తున్నట్లు చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో పేదలకు ఎన్టీఆర్ వైద్యసేవ కింద 70 శాతం నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో ఆరో స్థానంలో నిలిచిందని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల్లో ఈ విషయం వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. జీవన్‌దాన్ కార్యక్రమంపై ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అవయవదానంపై ప్రజల్లో అవగాహన గణనీయంగా పెరిగిందని అన్నారు. ఈ ఏడాది తొలి రెండు నెలల్లోనే 18 మంది బ్రెయిన్ డెడ్ అయిన దాతల నుంచి సేకరించిన అవయవాలతో 64 మందికి పునర్జన్మ లభించిందని మంత్రి వివరించారు. గతంతో పోలిస్తే ఇది చాలా మెరుగైన స్పందన అని పేర్కొన్నారు. గతేడాది (2025లో) 93 మంది దాతల ద్వారా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

అఖండ భూమి

శుక్రవారం 06 - 03 - 2026

## చొప్పెల్ల కుర్రాడు హీరోగా "కాక్రోచ్" నేడె విడుదల



**ఆలమూరు,మార్చి 5(అఖండ భూమి న్యూస్):**స్టంట్ మెన్‌గా వెళ్ళి హీరోగా రాణిస్తున్న డాక్టర్ బీఅర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన అభిలాష్ సుంకర హీరోగా మరో సినిమా ఈ రోజు శుక్రవారం విడుదలవుతుంది.ఈయన మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్ సాధించడంతో పాటు మార్షల్ ఆర్ట్స్,జిమ్నాస్టిక్స్‌లలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారు.హైదరాబాద్‌లో స్టంట్ యూనియన్ సభ్యుడిగా చేరి సుమారు 400కు




పైగా చిత్రాల్లో స్టంట్ కళాకారుడిగా పనిచేసి అపార అనుభవం సంపాదించాడు. యాక్షన్ సన్నివేశాల్లో అతని ధైర్యం, నైపుణ్యం దర్శక నిర్మాతల ప్రశంసలు అందుకుంది.కన్నడ చిత్ర పరిశ్రమలో "నన్ను హదు నన్ను దో" నటించిన అభిలాష్ తెలుగులో "సిన్స్ 1975","గోదావరి ప్రేమ కథలు" , 'పగ పగ పగ', "సిల్లంగి" సినిమాల్లో హీరోగా నటించారు. "కాక్రోచ్" సినిమా ద్వారా మరోసారి తన ప్రతిభను చాటుకోబోతున్నారు. ఎన్నో నంది అవార్డులు అందుకున్న ప్రముఖ దర్శకుడు పి.సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన కాక్రోచ్ (బొద్దింక) చిత్రంలో హీరోగా అభిలాష నటించారు.యాక్షన్, భావోద్వేగాలు, సమాజానికి సందేశం కలగలిపిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసేలా రూపొందిందని ఆయన తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన యువకుడు తన కష్టపడి సాధించిన విజయంతో పెద్ద తెరపై మెరవడం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ.ఈ మార్చి 6న విడుదలవుతున్న ఈ చిత్రం వ్యాపార పరంగా మంచి అవకాశాలు కలిగిన సినిమా.యాక్షన్ ప్రియులకు, యువతకు,కుటుంబ ప్రేక్షకులకు నచ్చే అంశాలతో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతం అవుతుందనే నమ్మకం ఉందన్నారు. ప్రేక్షకుల ఆదరణతో ఈ చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షిద్దాం.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ సినిమా రాజమహేంద్రవరం(సూర్యమిని),కాకినాడ(తిరుమల థియేటర్),అమలాపురం(శేఖర్ థియేటర్),మండపేట(శ్రీ సత్య థియేటర్),పిఠాపురం(సత్యథియేటర్) థియేటర్లలలో విడుదల అవుతుంది.

## కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జగ్గంపేట సాధక్ లతో విస్తృత స్థాయి సమావేశం





**మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ అఖండ భూమి న్యూస్ మార్చి 5 ఎంపీ ఉదయ శ్రీనివాస్ నివాసంలో జగ్గంపేట నియోజకవర్గం క్రియాశీలక సభ్యత్వాలు చేస్తున్న సాధక్ లతో ముఖ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ఎంపీ ఉదయ శ్రీనివాస్ గఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు అధ్యక్షుతన జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షణ లో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల కోసం ఇతర రాజకీయ పార్టీలు చేయని విధంగా పవన్ కళ్యాణ్ గారు క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. తన వెంట తిరిగే కార్యకర్త ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి ?5 లక్షల ఇన్సూరెన్స్ అందించే కార్యక్రమాన్ని దేశంలో మొట్టమొదటిసారిగా పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి జగ్గంపేట నియోజకవర్గంలో రెట్టింపు సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. దీనికి పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన క్రియాశీలక సాధక్‌లు పాల్గొన్నారు.

## రండి..!! కదలిరండి...!!

ఏప్రిల్ 6,7 తేదీలలో జరిగే మహాసభలను విజయవంతం చేయండి..!!



**నందికొట్కూరు మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి జూనియర్ కాలేజీలో గురువారం ఏ.ఐ.టి.యు.సి నంద్యాల జిల్లా ప్రథమ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఏప్రిల్ 6,7 తేదీలలో నందికొట్కూరులో జరగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి మున్నెప్ప,జిల్లా కార్యదర్శి సుంకన్న,సి.పి.ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని గ్రామాల వారీగా బలంగా ఏర్పాటు చేసి,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని వారు సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాన్ని వారికి తెలియజేసి ఈ మహాసభలకు తీసుకురావాలని వారికి సూచించారు.అంతేకాకుండా ప్రతి కార్మికుడు జిల్లా మహాసభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా మహాసభలకు హాజరయ్యే మహిళలు ఎర్ర చీరలు ధరించి వచ్చి కమ్యూనిస్టు భావజాలానికి మద్దతు తెలపాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యపరమైన సమాజం దిశగా ముందుకు సాగాలి. స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు





**మాచవరం మార్చి 5. (అఖండ భూమి న్యూస్):** నేటి సమాజంలో ఆరోగ్యపరమైన దిశగా ముందుకు సాగాలని మాచవరం మండలంస్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమంలో భాగంగా మాచవరం సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి నెలలో మొదటి గురువారం స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మహిళల్లో వచ్చే పలు రకాల వ్యాధులకు డాక్టర్ల సలహా మేరకు వైద్యం చేయించుకోవాలన్నారు గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం ద్వారా మహిళల్లో రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు డాక్టర్ను సంప్రదించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవి సూచించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామ సచివాలయం లో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు ఉపాధి హామీ ఏపీఓ కోటిరెడ్డి ఓటమి నాయకులు ఒంటరి హనుమంతరావు ఎలిశెట్టి నాగేశ్వరరావు ఎడ్లపల్లి ఆదినారాయణ. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు యానిమేటర్లు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి భూసరి కృష్ణారావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లాలో పర్యటించిన వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూసరి కృష్ణారావు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం కుమారుడు వివాహానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలసి కొద్దిసేపు ముచ్చటించారు. మన్యంలో వైఎస్ఆర్సిపి పార్టీని మరింత గా విస్తరించాలని జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు కృష్ణారావు తెలిపారు

## గిరిజనులు వ్యతిరేకించే రంగురాళ్ల మైనింగ్ తవ్వకాలేందుకు

ప్రజాభిప్రాయ సేకరణకు విరుద్ధంగా మైనింగ్ రాజ్యాంగ విరుద్ధం.

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు ప్రకటన.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బకులూరు పంచాయితీలో రంగురాళ్ళ (మైనింగ్) తవ్వకాలను ఎట్టిపరిస్థితిలో అడ్డుకుంటామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు మరియూ బకులూరు గ్రామస్తులు హెచ్చరించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బకులూరు వద్ద రంగురాళ్ల క్వారీలో తవ్వకాలను ప్రారంభించేందుకు గురువారం ఇక్కడ కు క్వారీ కాంట్రాక్టర్ మరియూ దాని నిర్వాహకులు పోలీసుల ఆధ్వర్యంలో మిషనరీ తో రావటాన్ని ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తూ ఎట్టిపరిస్థితిలో క్వారీ ప్రారంభం కానివ్వమం ఒటూ రోడ్డు బైటయించారు. మైనింగ్ పై స్థానిక ప్రజలు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి ఇక్కడ తవ్వకాలకు సిద్ధం కావటం చట్ట వ్యతిరేకమైన చర్యగా ఆయా సంఘా నాయకులు ధ్వజమెత్తారు. 5 వ షెడ్యూల్ భూభాగంలో రాజ్యాంగంలోని పేర్కొన్న ఆర్టికల్ 244 అనుసరించి స్థానిక స్వయంపాలన అనగా పిసా నిబంధనలకు విధుద్ధంగా రంగురాళ్ల మైనింగ్ కి లీజు ఇవ్వటం చట్ట విధుద్ధం అని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమం చేయుటనికి సిద్ధంగా ఆయన తెలిపారు. గిరిజన ప్రజలను బెదిరించి రంగురాళ్ల క్వారినీ ప్రారంభించాలని ప్రయత్నం లో భాగంగా ఆధివాసిలను బెదిరింపులకు గురిచేయటం సరికాదని ఈ సందర్భంగా కాకి మధు హెచ్చరించారు. పోలీసులు తక్షణమే వెనుతిరిగి వెళ్ళాలని బకు లూరు ప్రజలు నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా లీజు రద్దు చేయకపోతే స్థానిక ప్రజలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేయుటకు సిద్ధంగా ఉన్నట్టు వారంతా పేర్కొన్నారు.

## విబి-జి రామ్ జి పథకంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన




**యర్రగొండపాలెం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** విబి-జి రామ్ జి (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ ఒ అజీవికా మిషన్ – (గ్రామీణ్) పథకంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల ప్రకారం యర్రగొండపాలెం మండలం గ్రామాలలో ఆరు వారాల పాటు "విబి-జి రామ్ జి జన్-సంవాద్" కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు మండల అభివృద్ధి అధికారి బందారు శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ కుటుంబాలకు 125 రోజుల ఉపాధి హామీ, పారదర్శక చెల్లింపు విధానం, శ్రామికుల హక్కుల పరిరక్షణ, తదితర అంశాలపై 2026 ఫిబ్రవరి 25 నుండి మార్చి 30 వరకు ఆరు వారాలపాటు విస్తృత ప్రచారం చేపడతామని వారు పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయితీ లలో అవగాహన కార్యక్రమల అమలుపై మీడియా ప్రచారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, గ్రామ సభలు, పాఠశాల విద్యార్థులతో డిబేట్, వ్యాసరచన కార్యక్రమాలు, పంచాయతీ రాజ్ ప్రతినిధులతో సమావేశాలు, శ్రామికులకు సన్మానాలు వంటి కార్యక్రమాలు వారం వారీగా నిర్వహించబడతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా

**మండల అభివృద్ధి అధికారి బందారు శ్రీనివాసులు**

మాట్లాడుతూ, భారత ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ స్థానంలో కొత్తగా విబి-జి రామ్ జి పథకాన్ని అమలుతో గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధి, 60:40 కేంద్ర – రాష్ట్ర వ్యయ భాగస్వామ్యం, వ్యవసాయ పీక్ సీజన్లో 60 రోజుల పనుల విరామం, పారదర్శక పాలన, దీర్ఘకాలిక గ్రామీణ ఆస్తుల సృష్టి వంటి ప్రయోజనాలను అందిస్తున్నదన్నారు. ఈ పథకం కింద జల సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, స్కిల్ సెంటర్లు, పశుసంపద మరియు మత్స్య సంపద పెంపుదల .గ్రామీణ మార్కెట్ల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలు, తుఫాను-వరద నియంత్రణ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి లోని అందరూ ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ రాజ్ సంస్థలు, గ్రామ స్థాయి మహిళా సంఘాలు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పథకాన్ని ప్రతి అర్హత గల కుటుంబాలకు చేరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు శైలజ,నాగేశ్వరరావు, ఈసీ, టీఏలు, ఉపాధి సిబ్బంది, అన్ని గ్రామాల పీడీఓలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత..!!



**నందికొట్కూరు, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని వడ్డే పేటలో సచివాలయం-3 ఎదురుగా ఉన్న ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు.ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 56 ప్యాకెట్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించిన అధికారులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పేద ప్రజలకు కోసం ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని కొంతమంది వ్యక్తులు అక్రమంగా సేకరించి వ్యాపారంగా మార్చుకొని సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాలను అధికారులు కట్టడి చేయాలని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.పట్టుబడిన 56 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పోలీసుల సమక్షంలో నందికొట్కూరు పట్టణంలోని సివిల్ సప్లై గోదాంలోకి తరలించారు.అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న మహిళను పోలీసులు స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ ప్రసాద్



**మాచవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రసాద్ సూచించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత బాగా పెరిగిందని దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ వేసవి కాలంలో బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా గొడుగులు ఉపయోగించాలని అలాగే త్రాగునీరు వెంట తీసుకువెళ్లాలని ఆయన సూచించారు ఇప్పటివరకు చలి తీవ్రతగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడంతో శరీరంలో వివిధ రకాల మార్పులు వస్తాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రం చేయించుకోవాలన్నారు. ఈ వేసవికాలంలో దోమల ఉధృతి పెరుగుతుందని తప్పనిసరిగా దోమతెరలు తో పాటు డాక్టర్ల సలహాలు పాటించాలన్నారు

## గణపవరం మరియు ఎండూరు వారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది



**త్రిపురాంతకం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం గణపవరం మరియు ఎండూరివారిపాలెం గ్రామలల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రైతులందరు కూడా రైతు ఐడి (భూ ఆధార్ ) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు.సంక్షేమ పథకాల అమలుకు రైతు ఐడి ముఖ్యము అని తెలియచేసారు.అదే విధంగా ఎండూరివారిపాలెం గ్రామంలోని మినుములు , పత్తి పంటలను సందర్శించి పంటలోని తెగుళ్ళు, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు.అదే విధముగా మినుములో పచ్చ దోమ, పెనుబంకా పురుగు ఉధృతి కనిపించంచటం జరిగింది, దాని నివారణకు గాను తాయోమిథక్సిన్ లేదా ఇమిడాక్లోప్రైడ్ ఏదో ఒకటి పిచికారీ చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయం సహాయకులు వెంకట రామి రెడ్డి , చిన్న మస్తాన్ నాయక్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న డ్రైవర్ బాలయ్యకు ఆర్థిక సహాయం

సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి



**పెద్ద దోర్నాల మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలానికి చెందిన సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ సభ్యుడు బాలయ్య అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి ముందుకు వచ్చి మందుల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.కులమత భేదాలు లేకుండా సహాయం చేస్తున్న షేక్షావలిని గ్రామస్తులు అభినందించారు. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు తన వంతు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు.

## పాలూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, మార్చి 5(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామస్థులు పాలూరి గోవిందరాజు,సుబ్బలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి వెంకట దుర్గ సత్యమణి సుస్మిత -చిన్న వెంకటేష్ ల వివాహం బుధవారం రాత్రి బ్రిలంక పిఎస్ఎం కన్వెన్షన్ లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో బడుగువానిలంక మాజీ సర్పంచ్ యెరుబండి ధర్మరాజు, ఎలుగుబంటి సాయిబాబా,వాసంశెట్టి సాయిబాబా,ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,ఆచంట సాయి,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,నార్గని వీరబాబు, నార్గని సెంథిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.ల

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, మార్చి 5, (అఖండ భూమి న్యూస్ )** మండల పరిధిలోని కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ సెక్యూరిటీ పట్ల విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలనని జి ఎం ఎస్ కె పి. లక్ష్మీ శిరీష అన్నారు. ఆమె పాల్గొన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యక్తపట్ల విద్యార్థినులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని రైతు సూపర్వైజర్ రాజకుమారి అన్నారు. ప్రత్యుత్పత్తి వ్యవస్థ, ఆడవారిలో వచ్చే క్యాన్సర్ కారకాలు, పరిశుభ్రత, బాల్యవివాహాల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్ అరుణ విద్యార్థినులకు వివరించారు. ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టిక ఆహార పదార్థాలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అంగన్వాడి సూపర్వైజర్ సుబ్బమ్మ వివరించారు. ఫోన్లో వచ్చే అనవసర యాప్లను, మెసేజ్లు ఓపెన్ చేసి సైబర్ మోసాలకు గురికా వద్దని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శిరీష, దానమ్మ, వెంకటేశ్వరమ్మ, చైతన్య పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలి

ఎమ్మెల్యే యరపతినేని సహకారంతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు.

ఎంపీడీవో విష్ణు చిరంజీవి




**మాచవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో రానున్న వేసవికాలంలో త్రాగునీటి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో ఈ మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి అన్నారు. ఈ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా అన్ని రకాల బోర్లు వాటర్ పైప్ లైన్స్ ను మరమ్మతులు చేపడుతున్నామన్నారు మీ గ్రామాల్లో కూడా సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు .రానున్న వేసవికాలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూడా కూలీలకు సకాలంలో పనులు కల్పిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అలాగే గ్రామాల్లో సిసి రోడ్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి అన్నారు స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రతిరోజు గ్రామాల్లోకి ఈ స్వచ్ఛ రథం తిరుగుతుందని మీ ఇండ్లలో ఉన్న పొడి చెత్తను అందజేసి ఇంట్లోకి కావలసిన నిత్యవసర సరుకులను తీసుకు వెళ్ళవచ్చును అన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని తద్వారా మండల నిధులు నుండి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు

# సింగారమ్మ అమ్మవారిని దర్శించుకుని పత్యేక పూజలు నిర్వహించిన జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారు దట్టమైన అటవీప్రాంతం సింగారమ్మ చింత లో కొలువై ఉన్న అమ్మవారు సింగారమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు మార్చి మూడో తేదీ మంగళవారం నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ జాతర మహోత్సవాల మూడోరోజు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి, కుమారుడు అనీష్ నెహ్రూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు.మల్లిశాల గ్రామ వాసుల ఆరాధ్య దేవతగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి కేక్కారు.ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో అమ్మవారి జాతరను వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. గురువారం అమ్మవారిని వేలాదిమంది దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయ ఆవరణలో మిరుమిట్లు గోలిపే విద్యుత్ దీప కాంతులకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి.చిన్నపిల్లలు,యువతను ఆకర్శించడానికి ఆలయ



ఆవరణలో జాయింట్ వీల్స్, రంగులరట్నాలు సిద్ధం చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశారు. సింగారమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకొని ఆలయ ఆవరణలో కుటుంబ సభ్యులందరితో సహాపంక్తి భోజనాలు చేస్తారు. ఆలయ ఆవరణలో ఆనందంగా గడుపుతారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.మార్చ్ 3 నుండి 7వరకు అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరగనుంది.అమ్మవారి జాతర పురస్కరించుకొని ఐదుగురు కమిటీ ప్రెసిడెంట్లు పైడిపాల



సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు,పాలికిరెడ్డి సత్యనారాయణ, నక్కరాజు వీరబాబు, కుప్పల నాగు లను కమిటీ ప్రెసిడెంట్ లుగా నియమించారని, అందరి సమన్వయంతో జాతర ను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# విజయవాడలో మహిళా శక్తికి ఘన వేదిక

## మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు పౌర సన్మానం

**గోకవరం, మార్చి 05:(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా మహిళా సాధికారతకు ప్రాధాన్యం కల్పిస్తూ మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ బత్తిన రామకృష్ణ వెల్లడించారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 100 మంది మహిళలకు ప్రత్యేక పౌర సన్మానం చేయనున్నట్లు తెలిపారు.






### మహిళా సాధికారతకు వేదిక

మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, వారి కృషిని గుర్తించి గౌరవించేందుకు మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మహిళల సేవలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

### కార్యక్రమ స్థలం, నిర్వహణ

విజయవాడ సమీపంలోని జగ్గయ్యపేట పట్టణంలో ఆర్. కన్వెన్షన్ మీటింగ్ హాల్ (మార్వాడీ వీధి, బస్ స్టాండ్ సమీపంలో) ఈ వేడుకలు జరగనున్నాయి. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### ముఖ్య అతిథుల హాజరు

అమెరికాకు చెందిన ఎన్నారై ఆనం గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అదేవిధంగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు, నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి, నేషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ కె. ఇందిర ప్రియదర్శిని, నేషనల్ సెక్రటరీ జి. అర్చన తదితరులు పాల్గొననున్నారు.



### 100 మంది మహిళలకు పౌర సత్కారం

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన 100 మంది మహిళామణులను ఎంపిక చేసి ప్రత్యేక పౌర సన్మానం చేయనున్నారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, సాంస్కృతిక రంగాలలో విశిష్ట కృషి చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు

సత్కార కార్యక్రమంతో పాటు మహిళా ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. మహిళల ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ప్రతిఫలించే ప్రదర్శనలు ఉండనున్నాయి.

### నిర్వాహకుల ప్రకటన

గోకవరం నుండి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా కార్యక్రమానికి బయలుదేరిన బత్తిన రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ, మహిళా దినోత్సవాన్ని కేవలం ఒక వేడుకగా కాకుండా మహిళా సాధికారతకు దారితీసే ఉద్యమంగా భావిస్తున్నామని తెలిపారు. మహిళల సేవలను గుర్తించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల ప్రతిభను వెలుగులోకి తెచ్చే ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహిళా శక్తిని గౌరవిస్తూ నిర్వహిస్తున్న ఈ మహోత్సవం విజయవంతం కావాలని పలువురు ఆకాంక్షించారు.

# మూడు దశాబ్దాల సేవలకు ఘన సన్మానం





**రంపచోడవరం, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం నుంచి స్వగ్రామానికి వెళ్తున్న నల్లమిల్లి వేంకటరామారెడ్డి దంపతులకు వీడ్కోలు సభ రంపచోడవరం నియోజకవర్గంలోని మూడు దశాబ్దాలుగా సేవలందించిన సామాజిక, ధార్మిక కార్యకర్త నల్లమిల్లి వేంకటరామారెడ్డి మరియు శ్రీమతి మంజు దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. వ్యక్తిగత కారణాల రీత్యా స్వగ్రామ సమీప ప్రాంతానికి తిరిగి వెళ్తున్న సందర్భంగా స్థానిక హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పాఠశాల సిబ్బంది కలిసి వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

### మూడు దశాబ్దాల సేవా ప్రస్థానం

నల్లమిల్లి వేంకటరామారెడ్డి గత 30 సంవత్సరాలుగా రంపచోడవరం పట్టణంలో స్థానిక వ్యాపార సంస్థలో భాగస్వామిగా కొనసాగుతూ, కుటుంబంతో అక్కడే నివసిస్తున్నారు. సమాజ సేవతో పాటు ధార్మిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొన్నారు.

### ధార్మిక బాధ్యతలు

గత పదేళ్లుగా రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్తగా, విశ్వ హిందూ పరిషత్ జిల్లా సత్సంగ ప్రముఖ్‌గా సేవలందించారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు గోవిందగిరి శ్రీవారి సేవక బృందం సమన్వయకర్తగా కూడా సేవలు అందించారు.

### సన్మాన కార్యక్రమం

రంపచోడవరం మండలంలోని జివికె అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వి.హెచ్.పి రాష్ట్ర సభ్యుడు భావన్నారాయణ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. నారాయణగిరి అర్చకులు అద్దంకి వెంకటేశ్వరరావు వేద ఆశీర్వచనం అందించారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### స్వగ్రామ ప్రయాణం

వ్యక్తిగత కారణాల వల్ల స్వగ్రామమైన బలభద్రపురం సమీపంలోని రాయవరం మండలం వి.సావారం గ్రామానికి తిరిగి వెళ్తున్న సందర్భంగా ఈ సన్మానం ఏర్పాటు చేశారు.

### కృతజ్ఞతాభివందనం

ఈ సందర్భంగా నల్లమిల్లి వేంకటరామారెడ్డి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో 30 సంవత్సరాల పాటు భగవంతుని సేవ చేయడం తన అదృష్టమని అన్నారు. ఆదివాసీ సోదరులు చూపిన ప్రేమ, అభిమానాలు జీవితాంతం మరువలేనివని పేర్కొన్నారు. హైందవ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని సహచరులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధుల సహకారం అమూల్యమని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మూడు దశాబ్దాల సేవా గాథకు ముగింపు పలుకుతూ, సమాజం మధ్య నిలిచిన ఒక సేవామూర్తికి రంపచోడవరం ప్రజలు గౌరవంతో వీడ్కోలు పలికారు. వారి సేవలు గిరిజన ప్రాంతంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# నాతవరంలో శరవేగంగా సిసి రోడ్లు డ్రైన్లు పనులు

## మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లో వ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో పదో వార్డులో ఇందిరమ్మ మోడల్ కాలనీలో శరవేగంగా సిమెంట్ రోడ్లు డ్రైనేజీ పనులను వేస్తున్న టిడిపి మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లో వ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు చొరవతో మొదటి విడత రెండో విడతలో నాతవరం గ్రామంలో సిమెంట్ రోడ్లకు డ్రైనేజీలకు అధికంగా నిధులు మంజూరు చేసి నందున శత శాతం పనులు పూర్తయినాయని గతంలో ఇదే కాలనీకి అప్పటి మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు ఒక కోటి 50 లక్షలు సిమెంట్ రోడ్లు ట్రైన్ లకు మంజూరు చేశారని 2003. 2004 సంవత్సరంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అదనంగా త్రాగునీరు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి 2017-18 సంవత్సరంలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత అయ్యన్నదేనని ఆయన కొనియాడారు

# ఒమ్మంగి శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగుండాలి-ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులతూ ప్రజలందరూ చల్లగుండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు అన్నారు.గురువారం ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 4 వ వార్షికోత్సవం సందర్భంగా ముద్రగడ గిరిబాబు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఇంటిపైనా ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిశెట్టి నాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,ఎంపిటిసి సాదనాల అప్పారావు,మాజీ సొసైటీ చైర్మన్ కొప్పన గంగారావు,రామకుర్తి రవిబాబు, సూరారపు ఏసుబాబు,ములికి వీరాస్వామి కొప్పన నాయుడు,కొప్పన రాంబాబు,గోపు వీరభద్రరావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఆలమూరులో పుంతలో ముసలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం



**ఆలమూరు,మార్చి 5(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన ఆలమూరులో వేంచేసి ఉన్న గ్రామ దేవత పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సిద్ధార్థ స్కూల్ రోడ్లో కొలువై ఉన్న అమ్మవారి ఆలయం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర ఉత్సవాలను మొదలుపెట్టారు. అమ్మవారిని వివిధ చర్మ వాయిద్యాలతో నాగ దుర్గ గరగనృత్య కారులచే గరగనృత్యాలు, గారడి నృత్యలతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. పుంతలో ముసలమ్మ అమ్మవారికి భక్తులు పసుపు కుంకుమలతో స్వాగతం పలికి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలమూరు పుంతలో ముసలమ్మ ఆలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 8వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని ఎనిమిదో తేదీ ఆదివారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమ దేవిని సత్కరించిన

## జనసేన టిడిపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గురువారం జరుగు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో భాగంగా గురువారం విచ్చేసిన జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమదేవిని జనసేన టిడిపి నాయకులు కలిసి ఆమెను సత్కరించి మండలంలో జరుగు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగు పనులకు వేగవంతంగా శ్రామికులకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని కొత్త జాబ్ కార్డులు శరవేగంగా పంపిణీ చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజన వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ టిడిపి నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు టిడిపి మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లో వ ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ ఏపీవో కొండా జి తదితరులు పాల్గొన్నారు

# ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**ఏలేశ్వరం,మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు.మహిళల మరియు బాలికల హక్కులు,సమానత్వం సాధికారిత న్యాయ అవగాహనపై 20 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో మహిళలు తెలుసుకోవలసిన విషయాలపై అవగాహన కల్పించారు.విద్య, న్యాయస్థానం,చట్టం,ఆరోగ్యం తదితర అంశాలపై విద్యార్థులు మహిళలకు ఆయా శాఖల అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడలలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా మణులను ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతిను మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సన్మానం ద్వారా సత్కరించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి,డాక్టర్ సౌభాగ్య మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బాల్య దశలో బాల్య వివాహాలకు ఎవరూ చేసికోరాదని సూచించారు.మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు.విద్యార్థి దశ నుంచే సమాజాన్ని చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,ప్రముఖ న్యాయవాది బుగత శివ,డాక్టర్ సౌభాగ్య సరోజ,ఎంఈఓ వరలక్ష్మి,ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్,మెప్మా మేనేజర్ ప్రసాద్,ఆరోగ్య సిబ్బంది,ఐ సి డి ఎస్ సిబ్బంది,పలువురు విద్యార్థినీ విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు.

# గాలయ్య కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం నగదు అందజేత



**యర్రగొండపాలెం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం ఉట్లా స్తంభాల వీధికి చెందిన ఆవుల గాలయ్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా షేక్ ఇస్మాయిల్ దాతల సహకారంతో పదివేల రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్. జబీబుల్లా మూర. నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్. జి రాంజీ చట్టంపై అవగాహన కార్యక్రమం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం వికసిప్ భారత్ జి రాంజీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమ దేవి మాట్లాడుతూ వికసిత్ భారత్ జి పథకం ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి వస్తుందన్నారు ఈ పథకం ద్వారా 125 రోజులు పనులు కల్పించడం జరుగుతుందని నిర్ణీత సమయంలో చెల్లింపులు అలస్యానికి పరిహారం అందజేస్తారని సాంకేతిక పరిజ్ఞానం అమల్లోకి వచ్చిందన్నారు ఆరు వారాల పాటు వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా మండల గ్రామస్థాయిలో ప్రజల్లో చట్టంపై అవగాహన పెంచాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ ఏపీవో దాసరి కొండా జి విజిలెన్స్ ఆఫీసర్ శ్రీలత అంబుడ్స్ పర్సన్ వేణుగోపాల్ ఎస్ఆర్పి దాసు రామచంద్ర టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# వీరవరం-మర్లావ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తోట రవి,తోట గాంధీ

## --రూ.49 లక్షల వ్యయంతో ఎన్ఆర్జిఈఎస్ నిధులతో రోడ్డు పనులు ప్రారంభం



**కిర్లంపూడి,మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం నుండి మర్లావ గ్రామానికి వెళ్లే పుంత రోడ్డును రూ.49 లక్షల వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో తారు రోడ్డుగా అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,మర్లావ గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణ పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ వీరవరం--మర్లావ గ్రామాలను కలిపే ఈ పుంత రహదారి చాలా కాలంగా దెబ్బతిని ఉండటంతో ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ తారు రోడ్డును నిర్మించడం ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగు పడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కూడా సులభమవుతుందని పేర్కొన్నారు.రహదారి అభివృద్ధి పనులు పూర్తయ్యాక స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ టిడిపి అధ్యక్షులు గొల్లపల్లి సూరిబాబు,కాతా పెద్దరాయుడు, యాళ్ల రాంబాబు,యామన వెంకటేశ్వరావు తదితర నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వైఫల్యం వల్లే కల్తీ పాలు త్రాగి 9 మంది మృతి

ఈ సంఘటన ప్రభుత్వ హత్యలుగా పరిగణించాలి

కల్తీ పాలు త్రాగి మృతి చెందిన బాధితులకు రూ 20 లక్షలు చెల్లించాలి

సంఘటన జరిగి 15 రోజులైనా పాలలో కల్తీ ఎలా జరిగిందనేది బయట పెట్టని ప్రభుత్వం

వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్








**రాజమహేంద్రవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం వైఫల్యం వల్లే కల్తీ పాలు సంఘటన చోటుచేసుకుందని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ ఆరోపించారు. గురువారం రాజమండ్రి రామాలయం సెంటర్ లో కల్తీ పాలు తాగి 9 మంది మృతి చెందిన సంఘటనపై నిరసన వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి మానవహారం గా ఏర్పడి పాల కల్తీ ఘటన పైన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వైఫల్యం వల్ల 15 రోజులు గడిచినప్పటికీ రోజు కూడా డెడ్ బాడీ హాస్పిటల్ నుంచి బయటికి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. రాష్ట్రంలో సంచలన శిక్షణ కల్తీ పాలు సంఘటనలో 9 మంది మృతి చెందినప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల కేంద్రాలను ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు.ఫుడ్ సేఫ్టీ అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం చీకటి వ్యవహారం నడుపుతోందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సంఘటన ఎలా జరిగింది? ఎవరి ప్రమేయం ఉందో ? వాస్తవాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. వేట్లపాలెం లో మృతి చెందిన బాధితులకు రూ 20 లక్షల ప్రకటించిన ప్రభుత్వం, రాజమండ్రిలో పాల కల్తీ పాలు త్రాగి మృతి చెందిన బాధితులకు రూ 10 లక్షల ప్రకటించడమేమిటి అని ప్రశ్నించారు. అక్కడ ప్రాణమే, ఇక్కడ ప్రాణమే కదా అని నిలదీశారు. ప్రస్తుతం ఆసుపత్రులలో 13 మంది చికిత్స పొందుతున్నారని వారికి ఏ విధమైన వైద్య సౌకర్యం కల్పిస్తున్నారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎథిలిన్ గ్లైకాల్ కలిస్తే యాంటిడోస్ తెప్పించామని అన్నారని, ఎంతమందికి ఇచ్చారో వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కల్తీ పాలు సంఘటనకు సంబంధించి వివరాలు గోప్యంగా ఉంచుతున్నారంటే అర్థం ఏమిటని ప్రశ్నించారు. అలాగే చిన్న పాల వ్యాపారులను ప్రోత్సహించి భద్రతా నియమాలను పాటించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరిన భరత్. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జీలు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## విద్యార్థినీలు కృషితో ఉన్నంతస్థాయికి ఎదగాలి. నీతి ఆయోగ్ ప్రతినిధి



**యర్రగొండపాలెం,) మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కాశికుంట తండా,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను గురువారం నాడు నీతి ఆయోగ్ నుండి వచ్చిన ప్రతినిధి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న,మౌలిక వసతులు, టాయిలెట్లు మరియు ఇతర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు.అదేవిధంగా అక్కడ చదువుతున్న విద్యార్థినుల విద్యా సామర్థ్యాలు,వారి అభ్యాస విధానం,పాఠశాల నిర్వహణ మరియు విద్యా కార్యక్రమాల అమలు తీరును కూడా పరిశీలించారు.విద్యార్థినులు చూపించిన ప్రతిభ,పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలు చూసి నీతి ఆయోగ్ ప్రతినిధి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థినులు మరింత కృషి చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.పాఠశాలలో అందుతున్న విద్యా వాతావరణం ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎంఈఓలు ఆంజనేయులు,మల్లు నాయక్,ఎబిపి ఫెలోమణి తేజ,కేజీబీవీ ప్రిన్సిపల్ తిరుమలదేవి,ఎబిపి కాశి కుంట హెచ్ఎం విష్ణు వర్ధన్, ఎల్లయ్యా మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో జనసేన సభ్యత్వ నమోదు



**పుల్లల చెరువు మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** జనసేన సభ్యత్వ నమోదుతో భీమా సౌకర్యం లభిస్తుందని జనసేన మండల కన్వీనర్ కొఠారి అచ్చయ్య తెలిపారు.గురువారం నాడు పుల్లలచెరువు మండల కేంద్రంలో ఉద్యమంలా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సభ్యత్వం పొందిన కార్యకర్తలకు భీమా లభిస్తుందన్నారు. సహజ మరణానికి 1 లక్ష,ప్రమాదవ శాత్తు మరణానికి 5 లక్షలు,ఏదైనా ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం తక్షణమే ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందన్నారు.రుసుము 400 చెల్లించి జనసేన కుటుంబ సభ్యులుగా నమోదు కావాలని,ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు సభ్యత్వ నమోదు చేయించుకున్నారు.కార్యకర్తలకు,ప్రజలకు దేశంలోనే భరోసా కల్పిస్తున్న ఏకైక పార్టీ జనసేన మాత్రమేనన్నారు.సభ్యత్వ నమోదుకు గడువు ఈనెల 10వ తేదీ వరకు మాత్రమే ఉందని అన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ది లక్ష్మయ్య,ఆర్మీ బుజ్జి,పసుపులేటి బుజ్జి,విష్ణు,శ్రీను,వీరమ్మ,వెంకీ,శివ, ఇస్సాకు,శ్రీను,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ నిర్వహించిన జిల్లా విద్యాశాదికారి.



**జి.మాడుగుల, మార్చి 05 (అఖండ భూమి న్యూస్): జి.మాడుగుల:** మండలంలోని పాఠశాలలను అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి రామక్రిష్ణ రావు, ఎండీఎం కోఆర్డినేటర్ రమణ శుక్రవారం సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. మండలంలోని బూరుగు వీధి ప్రాథమిక పాఠశాల మరియు జి.మాడుగుల ప్రభుత్వ హై స్కూల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం విధానం, విద్యార్థుల హాజరు, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల చదువు స్థాయి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువు పురోగతిని తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జోగంపేటలో ఎగ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం

-పౌష్టికాహారంపై అవగాహనతో పాటు నిరుద్యోగికి స్వయం ఉపాధి అవకాశం



**గొలుగొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్లో పౌష్టికాహారంపై అవగాహన పెంచడం మరియు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్ఈసీసీ) ఆధ్వర్యంలో జోగంపేట కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను టీడీపీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఎం (జీవనోపాధుల అధికారి) సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ఈసీసీ సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీరాంపురం గ్రామానికి చెందిన ఒక నిరుద్యోగికి స్వయం ఉపాధి కల్పించేందుకు అవసరమైన పూర్తి సామాగ్రిని కమిటీ అందజేసిందన్నారు. నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ముఖ్య అతిథి అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ గుడ్డు ద్వారా లభించే ప్రోటీన్లు మరియు పౌష్టిక విలువల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు ప్రతిరోజూ గుడ్డును ఆహారంగా తీసుకోవాలని, తక్కువ ధరలో నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ఈ కేంద్రం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాత మల్లంపేట సర్పంచ్ గెద్దం ఆదిలక్ష్మి ఆనంద్, జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, ఏపీఎం కరుణానిధి, ఎఫ్‌పీఓ సీసీ యు. అమ్మాజీ, వెలుగు సీసీలు, సి.ఏలు, డ్వాక్రా సంఘాల సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## పొగచెట్లపాలెంలో రైతులకు భూ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**గొలుగొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం సాలికమల్లవరం పంచాయతీ పరిధిలోని పొగచెట్లపాలెం రెవెన్యూ గ్రామంలో భూ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గొలుగొండ తహసీల్దార్ కాకర నూకరాజు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజముద్రతో కూడిన భూ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డీటీజీ కొండబాబు, వీఆర్వో పడాల్, మాజీ సర్పంచ్ కొల్లాన కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్ల మల్లేశ్వరరావు, కన్వీనర్ ఇందల శ్రీను, కోశాధికారి కసవరాజు ప్రసాద్, ఇందల ఈశ్వరరావు, చామంతులు రాజబాబు, బట్టా వరహాలమ్మతో పాటు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు. కొత్త పాస్ పుస్తకాలు అందుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## సాలికమల్లవరం జోగంపేట రహదారికి తారు రోడ్డు పనులు ప్రారంభం

-స్పీకర్ అయ్యన్న పాత్రుడు కృషితో రూ.75 లక్షల మంజూరు



**గొలుగొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం సాలికమల్లవరం గ్రామం నుండి జోగంపేటకు వెళ్లే రహదారికి తారు రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు కృషితో ఈ రహదారికి రూ.75 లక్షలు మంజూరయ్యాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ జేఈ, డీఈలతో పాటు సాలికమల్లవరం మాజీ సర్పంచ్ కొల్లాన కొండలరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్ల మల్లేశ్వరరావు, కన్వీనర్ ఇందల శ్రీను, మండల కమిటీ సెక్రటరీ కసవరాజు నాగమణి, కోశాధికారి కసవరాజు ప్రసాద్, ఇందల ఈశ్వరరావు, కొల్లాన రాజబాబు, సంధిపర్తి దేవుడుబాబు, పెదిరెడ్ల సత్యం, బట్టా నూకరాజు, బట్టా గంగరాజు, గేదల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ రహదారి నిర్మాణంతో సాలికమల్లవరం--జోగంపేట గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి

-జిల్లా నాల్గవ అదనపు న్యాయమూర్తి రాజేంద్రబాబు

**పత్తికొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ఈనె ల14వ తేదీన జరిగే జాతీయలోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయవాదులు మ రియు పోలీస్ అధికారులు కలిసి జయ ప్రదం చేయాలని కర్నూలు జిల్లా నాలు గవ అదనపు కోర్టు న్యాయమూర్తి రా జేంద్ర బాబు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ లీలా వెంకట శేషాద్రి తెలి పారు. గురువారం పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు యందు జాతీయ లోక్ అ దాలత్ పై న్యాయవాదులు మరియు పోలీసు అధికారులతో ప్రత్యేక సమావే శం నిర్వహించారు.ఈ సమావేశానికి క ర్నూలు జిల్లా నాలుగవ అదనపు కోర్టు న్యాయమూర్తి రాజేంద్ర బాబు, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాబడే కేసులు మరియు పరిష్కార దశలో ఉన్న వివా దాలకు,బ్యాంక్ చెక్ లకు సంబంధించిన కేసులు రాజీ చేసుకోవచ్చు అన్నారు. న్యాయవాదులు మరియు పోలీసులు సమన్వయంతో చాలా ఏళ్ల నుండి పెం డింగ్లో ఉన్న కేసులను రాజీ అయ్యేలా చూడాలని పేర్కొన్నారు.జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగంచే సుకోవాలని సూచించారు.ఈ సమావే శంలో పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జోష్ణ దేవి, బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు మధుబాబు,డిఎస్పీ వెంకటరా మయ్య,న్యాయవాదులు,పోలీస్ అధి కారులు పాల్గొన్నారు.

## కాకినాడలో ఫార్మా డ్రీమ్ జాబ్ మేళాను ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు

-- కూటమి ప్రభుత్వంతోనే యువతకు ఉపాధి

--పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి

--డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు





**కాకినాడ, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** యువతకు ఉపాధి కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.గురువారం కాకినాడ సూర్య కళామందిర్ లో కందా శ్యామ్ సుందర్ ఏర్పాటు చేసిన ఫార్మా డ్రీమ్ జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ఫార్మా కంపెనీలు రావడం జరిగిందని,తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,అదేవిధంగా రాబోయే ఐదు సంవత్సరాలలో మరిన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.యువత తమ బంగారు భవిష్యత్తును కాపాడుకొని మంచి మార్గంలో నడిచి మీరు చదివే కళాశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చి విధంగా మీ నడవడిక ఉండాలని తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉపాధి కల్పన కోసం అనేక పరిశ్రమలు తీసుకురావడానికి ఇతర దేశాలతో చర్చలు జరుపుతున్నారని,తద్వారా యువత వేరే రాష్ట్రానికి వెళ్లకుండా తమ సొంత రాష్ట్రంలోనే ఉద్యోగం చేసే అవకాశం దక్కుతుందని తెలియజేశారు.

## నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ ను భేటీ అయిన ఎరిక్షన్ బాబు.



**యర్రగొండపాలెం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ సమస్యలపై నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం నాడు ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజ బాబును భేటీ అయ్యారు.ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై జిల్లా కలెక్టర్ తో సమగ్రంగా చర్చించారు.ముఖ్యంగా రోడ్లు,వంతెనలు,విద్యా వసతి గృహాలు,గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి విషయాలను కలెక్టర్ తో ముఖాముఖి చర్చించారు.

## ఒమ్మంగి శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై పుష్కలంగా ఉండాలి

వైసీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు.

అన్నదానానికి రూ.10 వేలు విరాళం





**ప్రత్తిపాడు, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందర పైనా పుష్కలంగా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు,నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి 4 వ వార్షిక మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి 10,000 రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,తోలేటి శేఖర్,ముమ్మిడి వీరబాబు,గంటా లచ్చబాబు(బుజ్జి ),సుంకర తమ్మారావు,గంటా చిట్టిబాబు,శైలు నాగేశ్వరరావు,నార్లంక చక్రరావు,నార్లంక వెంకన్నబాబు,అర్జంపూడి రాంబాబు,కొప్పన సత్తిబాబు,చెవల వెంకన్న,గంటా పండు గారు,కోలుమాటి చిన్ని,షేక్ సత్తిబాబు,ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాతబాబు,కోలా సూరిబాబు,దాడి పుత్తయ్య ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల ను వెంటనే పరిష్కరిస్తాం. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** రైతుల యొక్క భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించి ప్రజా వేదిక కార్యక్రమంలో రైతులు నేరుగా అర్జీలు అందజేసి తమ సమస్యల పరిష్కరించుకోవచ్చు అన్నారు. రైతులు భూమి యొక్క సరైన ధ్రువపత్రాలు అందజేయాలని వెంటనే సంబంధిత అధికారుల ద్వారా వాటిని పరిష్కరిస్తామని అని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సుధా ప్రవంతి విఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## కొత్తమల్లంపేటలో ఆయిల్ పామ్ రైతుల ఆందోళన

-పచ్చివి అంటూ గెలలు తిరస్కరణపై రైతుల ఆగ్రహం -ఆర్టికల్చర్ అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్





**గొలుగొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కొత్తమల్లంపేటలో ఆయిల్ పామ్ రైతులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కోసి తీసుకొచ్చిన ఆయిల్ పామ్ గెలలను పతంజలి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తరఫున వచ్చిన సిబ్బంది "పచ్చివి" అంటూ స్వీకరించకపోవడంతో వివాదం చెలరేగింది. వివరాల్లోకి వెళ్తే, స్థానిక రైతులు ఆయిల్ పామ్ పంటను కోసి కాటా వద్దకు తీసుకువస్తారు. అక్కడ కంపెనీ వారు తూకం వేసుకుని ఫ్యాక్టరీకి తరలిస్తారు. అయితే ఈసారి రైతులు తీసుకొచ్చిన గెలలను పచ్చివిగా పేర్కొంటూ కొన్నింటిని మాత్రమే తీసుకుని, మిగిలినవాటిని తిరస్కరించడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఎంతో కష్టపడి కూలీలు పెట్టి ఆయిల్ పామ్ గెలలను కోసుకుని తీసుకువస్తే ఇక్కడ పచ్చివి అంటూ తిరస్కరించడం అన్యాయమన్నారు. కంపెనీ ప్రతినిధులు లేదా హార్టికల్చర్ శాఖ అధికారులు లేకుండా వ్యాన్‌తో వచ్చిన లేబర్లు మాత్రమే గ్రేడింగ్ చేసి గెలలను రిజెక్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రైతులు ఆందోళన చేస్తుండగా పతంజలి ఆయిల్ పామ్ సూపర్వైజర్ కాటా వద్దకు వచ్చి, "కంపెనీ చెప్పిన విధంగానే మేము తీసుకుంటాం" అని చెప్పడంతో రైతులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ అధికారులు వెంటనే కాటా వద్దకు రావాలని, తాము తీసుకొచ్చిన అన్ని గెలలను స్వీకరించాలని రైతులు డిమాండ్ చేశారు. అలాగే 100 కిలోల గెలల్లో కేవలం 5 కిలోలు మాత్రమే తీసుకుని మిగిలినవి తిరస్కరించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగు చేస్తే లాభాలు వస్తాయని చెప్పి తమను ప్రోత్సహించారని, ఇప్పుడు సమస్య వచ్చేసరికి ఎవరూ కనిపించడం లేదని విమర్శించారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.

## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి





**పత్తికొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ని యోజకవర్గంలో జరిగే వివాహ వేడుకల కు పత్తికొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే కం గాటి శ్రీదేవి హాజరై గురువారం నూతన వధూ వరులను ఆశీర్వదించారు తుగ్గలి మం డలం జొన్నగిరి గ్రామం వైఎస్ఆర్ పార్టీ హోసూరు నెట్టి కంటయ్య కుమా రుడు వివాహానికి జొన్నగిరి గ్రామం నం దు జొన్నగిరి గ్రామం వైఎస్ఆర్ పార్టీ కా ర్యకర్త సురేష్ బాబు కుమార్తె వివా హా నికి ముహూర్తం హాజరై నూతన వధు వును తుగ్గలి మండలం రాతన గ్రామం కీర్తి శేషులు.పులుసు రంగప్ప,పులుసు పద్మావతి కుమారుడు వివాహానికి రా తన గ్రామం నందు,పత్తికొండ మండలం మారెళ్ళ మంకె లక్ష్మన్న కుమారుడు వి వాహానికి పత్తికొండ రమ్యరిసార్ట్సనం దు,తుగ్గలి మండలం శభాష్ పురం శం కర్ రెడ్డి కుమారుడు వివాహానికి ము హూర్తం నూతన వరుడును ఆశీర్వ దించారుడోన్ పట్టణం ఎలక్ట్రికల్ ఏఈ నాగే శ్వర్ రెడ్డి కుమారుడు వివాహానికి డోన్ పట్టణం ఎంకన్వెన్షన్ నందు వెల్దుర్తి మండలం మల్లెపల్లి గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు అనంతరెడ్డి కుమారు డు,తుగ్గలి మండలం పి.కొత్తూరు నాగి రెడ్డి కుమార్తె వివాహానికి కర్నూల్ కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు కృష్ణగిరి మండలం ఎర్రవాడు గ్రామం వెంకటేశ్వ ర్లు కుమారుడు వివాహానికి ఎర్రబాడు గ్రామం నందు హాజరై నూతన వధూవ రులను పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కం గాటి శ్రీదేవమ్మ ఆశీర్వదించారు. అనం తరం చెరుకులపాడు గ్రామంలో వరల క్ష్మి(వరాలు) కూతురు వివాహానికి ము హూర్తం రోజున కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఆశీర్వదించారు.అలాగే కర్నూల్ సానే భాస్కర్ రెడ్డి కుమార్తె వి వాహానికి ముహూర్తం రోజున హాజరై నూతన వధువును మాజీ ఎమ్మెల్యే కం గాటి శ్రీదేవమ్మ ఆశీర్వదించారు ఈ సం దర్భంగా మాజీ ఎమ్మెల్యేతో పాటు జొ న్నగిరి,రాతన,మారెళ్ళ,శభాష్పురం, పో తుగళ్ళు,ఎర్రబాడు, గ్రామాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరు లుపాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 06 - 03 - 2026

# ఆంధ్రప్రదేశ్ పేరు మార్పు పై గరికపాటి నరసింహారావు మాటలు అర్థరహితం

ఆంధ్రప్రదేశ్ పేరులో ప్రదేశ్ ను తొలగించి ఆంధ్ర రాష్ట్రం గా మార్చాల్సిందే .

తెలుగు రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ హిందీ పదంతో ఆంధ్రులను అవమానించటం తగదు .

ఎంటీఆర్ తెలుగునాడు గా ప్రకటించాలనుకున్న పేరు ను ఎంటీఆరే ఉపసంహరించుకున్నారు.

**రాజమహేంద్రవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** పండిత పర్వం ఖ్యాతిని పెంచేలా ఉండాలి . దిగజార్చుకునేలా ఉండరాదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూచించారు .. గరికపాటి నరసింహారావు వారికి వేదం పైన , రామాయణ , హితిహాశాల పట్ల ఎంతో పట్టు గల పండితులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు . ఈ మధ్య కాలంలో గరికపాటి వారికి అస్సలు సంబంధం లేని వాటిపై కొన్ని వ్యాఖ్యానాలు చేస్తు ఆపకీర్తికి గురవుతున్నారు . హిందూ ధర్మం పవిత్రత కోసం , ఆ ధర్మం యొక్క శక్తి సామర్థ్యల కోసం ఎంతగానో జ్ఞానోదయం గల గరికిపాటి గారు ఈ మధ్య పురాణ పురుషులను , దేవ దేవతలను ఏకవచనంతొ శంభోదిస్తు తన ఆహాన్ని , తన అహకార ఉపన్యాసాలను బోదిస్తున్నారు . గరికపాటి ప్రసంగాలు హిందూ మనోభావాలను గాయ పరుస్తున్నట్టుగా వుంటున్నాయి . అప్పుడప్పుడు ఒక రాజకీయ పార్టీ ఆధ్యాత్మక విభాగం ప్రతినిధిగా ఉపన్యాసాలు గుప్పిస్తు ఆ ముసుగులో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారు . పీఠధిపతులు, మత ఉద్బోదకులు సామజిక చైతన్యాన్ని , హిందూ ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పేవిగా ఉండాలి . ఉన్మాదాన్ని ప్రేరేపించే విధంగా ఉండకూడదని ఆయన హితవు పలికారు . పండిత బిరుదాన్కితులైన గరికపాటి వారికి ఆంధ్ర ప్రాశిసత్యం కోసం , చరిత్ర మూలాలు కోసం , పౌరాణిక పవిత్రత , పోరాటాల కోసం తెలియ వంటారా ! తెలిసే ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగునాడుగా ప్రకటించమని గరికపాటి దుందుడుకు ప్రకటన చేస్తున్నారా ! తమిళనాడు రాష్ట్ర పేరును , ఈ మధ్య కేరళం పేరును మార్చుకున్నారు . అందుకని కొంతమంది మేధావులుగా పేర్కొంటున్న వారు ఆంధ్రప్రదేశ్ పేరును కూడా తెలుగునాడుగా మార్చుకోవాలని గరికపాటి తదితర మేధావులు ఎక్కువగా అనవసరమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారు . ఆంధ్ర రాష్ట్ర చరిత్ర , గొప్పతనం , ఆ పేరులో గల శక్తి తెలియక అసందర్భ మాటలుతో గరికపాటి వంటి మేధావులు , వారి అనుంగ సేనలుతొ ఆంధ్రరాష్ట్ర ప్రతిష్ట దిగజారే ప్రమాదం వుందని ఆయన ఆవేదన చెందారు . ఆంధ్ర అనే నామం రామాయణ , మహాభారత కాలానికి ముందునుండి ఆచరణలో వుందని గరికపాటి వారు గ్రహించాలి . ఆదికవి నన్నయ్య ఆంధ్ర మహాభారతం గాను , ఆధునిక కవిత్వాన్ని అచ్చు వేయించిన బమ్మెర పోతన వంటి మహనీయులు ఆంధ్ర మహాభారతం , శ్రీ మద్ ఆంధ్ర భాగవతం గానే పురాణ కాల నిజాలను వ్రాసారు అని గరికపాటి వారు గుర్తించాలి . పొట్టి శ్రీరాములు, టంగుటూరు ప్రకాశం పంతులు త్యాగాలతో ఏర్పడిన విభజన రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం గానే విడిపోయిందని మేధావులు , పండితులు గమనించాలి . ఆంధ్రుకరించారు అనే ఉచ్చారణ నుండి పురుడు పోసుకున్న పదమే తెలుగు నామం అన్నారు . నిజాం నిరంకుసత్వం పై జరిపిన పోరుబాటలో కూడా ఆంధ్ర పదం తొలగించటం కుదరదు అని నాటి కమ్యూనిస్ట్ లు సైతం ఆంధ్ర మహాసభ వేదికగ జరిగిన ఉద్యమాల్లో అండగా నిలిచారాని ఆయన గుర్తు చేసారు .

**గరికపాటి వారి పండిత నైపుణ్యాన్ని హిందూ ధర్మం కోసం , ఖ్యాతి కోసం మాత్రమే ఉపయోగించగలరని ,**

ఈ దేశానికి మోదీ ఒక్కడే ఉత్తముడు, ఆంధ్రప్రదేశ్ పేరు మార్చి తెలుగునాడుగా ప్రకటించండి అంటు మిమ్మల్ని అనుసరిస్తున్న వారికి మీ భోదనగా చెప్పి ఆంధ్ర ప్రతిష్టకు మకిలి పట్టించకండి . భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి కుత్రిమ వ్యాధి ఒక్క ఆంధ్రరాష్ట్రం లోనే కొంతమందిలో వుంది . గరికపాటి వంటి మేధావులు , సినిమా వారు ఏది చెప్పినా వినటమే పనిగా ఆంధ్ర రాష్ట్రంలో మానసిక వైఖల్యం పెరిగిపోయింది . అనుసరించే వారు భక్తి మార్గం గాను, వినోదపు మాయా జాలం లోను ఒక రకమైన మత్తులో ప్రజల సొంత మేధస్సు ను నిర్వీర్యం చేసుకుంటున్నారు . గరికపాటి కొన్ని సందర్భాల్లో పవిత్ర రామాయణ, మహాభారతం కోసం కూడా వ్యంగ్యంగా ఛలోక్తులు చేస్తు భక్తి సూక్తులను ఆశ్యం చేస్తున్నారు . అఖండ భారతదేశం లోనే రామాయణ , మహాభారతాలకు ఒక ప్రాశిసిత్యం వుంది . మితి మీరిన అహంతొ పవిత్ర గ్రందాలను , దైవ యోధులను గౌరవ ఉచ్చారణ లేకుండా మాట్లాడటం గరికపాటి వారికి అలవాటుగా మారింది . దైవ సందేశంలో ఉండాల్సింది ఆశ్యం కాదు ఏకగ్రత ముఖ్యం అని గరికపాటి వంటి అవధానులు వారికి తెలిసి ఈ మధ్యన ఎందుకో వారి ఉపన్యాసాలు దారి తప్పి రాజకీయ భోదనలుగా మారుతున్నాయి . నా హిందూ ధర్మం పవిత్రత కోసం , నా ఆంధ్ర రాష్ట్ర ప్రస్థానం దారి తప్పుతున్న పరిస్థితులకు తీవ్ర ఆవేదనతొ మిమ్ములను ప్రశ్నించాల్సి వస్తుందని, యావత్ భారతదేశం లోనే ఏ రాష్ట్రానికి లేనటువంటి అదృష్టం , ఖ్యాతి ఆంధ్ర రాష్ట్రానికి వుంది . హిందూ ధర్మ ఆవిర్బావానికి ఏ విధంగా లెక్క కట్టలేమో ఆంధ్ర నామానికి కాలమానాన్ని లెక్కించలేరని ఆయన పేర్కొన్నారు .. మద్రాస్ రాష్ట్రం ను నుండి కర్నూల్ రాజధానిగా విడిపోయిన అనంతరం హైదరాబాద్ లో విలీనం జరిపిన సందర్భంలో ప్రదేశ్




అనే పదాన్ని చేర్చి ఆంధ్రప్రదేశ్ గా నామకరణం చేసారు . తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన సమయంలో కొంతమంది అప్పటి మద్రాస్ రాష్ట్రం వారు తమిళనాడు అని పెట్టుకున్నారు . మనం కూడా తెలుగునాడు అని పెట్టుకుందాం అని చర్చ జరిపిన సందర్బంలో అప్పటి కొంతమంది మేధావులు కలుగచేసుకుని ఆంధ్ర ప్రాశిసత్యం , ఆంధ్ర మూలాలు , ఆ పదం యొక్క శక్తి , గొప్పతనం కోసం వివరించగా ఎంటీఆర్ ఆ ఆలోచనను విరమించుకున్నారనే నిజాన్ని గరికపాటి వారు తెలుసుకోవాలి . మండలి వేంకటేశ్వర రావు , మండలి బుద్ధ ప్రసాద్ సారధ్యంలో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలో కూడా వక్తలు ఆంధ్ర చారిత్రిక మూలాలను కొనియాడారు . ముల్కి రూల్స్ కు వ్యతిరేకంగా పుట్టిన ప్రజా ఉద్యమం కూడా జై ఆంధ్ర నినాదంతోనే సాగిందని , ఆంధ్రప్రదేశ్ పేరును ఆంధ్ర రాష్ట్రంగా పేరు మార్చే దిశగా ప్రభుత్వం పరిశీలన చేయాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆంధ్రుల త్యాగాల కోసం , చారిత్రిక మూలాల కోసం ఉద్విగ్నంగా మాట్లాడారు . ఈ మీడియా సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ లంక దుర్గా ప్రసాద్ , పెండ్యాల కామరాజు, సిమ్మా దుర్గారావు , దుడ్డే త్రినాద్ , బర్ల ప్రసాద్ , వర్ధనపు శరత్ కుమార్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , కొల్లి సత్యనారాయణ, కాకర ప్రసాద్ , ఎస్ కే దేవి, మేకా అయ్యప్ప , కంతి రమాకాంత్ తదితరులు పాల్గొనియున్నారు ..

# సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

క్షేత్రస్థాయిలో సభ్యత్వ నమోదును పర్యవేక్షించిన

జనసేన సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి చిలకలూరిపేట నియోజకవర్గంలో విశేష స్పందన కనిపిస్తుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జనసైనికులు విస్తృత స్థాయిలో పర్యటిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ, సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తున్నారు. గురువారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియను బాలాజీ స్వయంగా పర్యవేక్షించారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరటానికి యువత, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.




**జనసేన సిద్ధాంతాలకు ప్రజల నీరాజనం**

గతంలో ఎన్నడూ లేని విధంగా సామాన్య ప్రజలు సైతం జనసేన సభ్యత్వం తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని, ఇది రాబోయే మార్పుకు సంకేతమని బాలాజి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని యువత పార్టీకి వెన్నెముకలా నిలుస్తున్నారని, పవన్ కళ్యాణ్ రాజకీయ జవాబుదారీతనం పట్ల వారు ఎంతో విశ్వాసంతో ఉన్నారని వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ సభ్యత్వ నమోదును పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే వెయ్యికి పైగా సభ్యత్వాలు పూర్తి చేశామని, నియోజకవర్గం మొత్తంగా 4000 పైగా పూర్తి చేసారని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామగ్రామాన తిరుగుతూ సభ్యత్వ నమోదు చేస్తున్న జనసైనికులను, వీర మహిళలను ఆయన అభినందించారు. జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం పొందిన వారికి పార్టీ తరపున లభించే భరోసా, బీమా సౌకర్యాల గురించి కూడా ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా బి కె ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**ప్రత్తిపాడు, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో గురువారం సాయంత్రం భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు జువ్వల చినబాబు పాల్గొని సంఘ్ జెండా ఆవిష్కరించారు. దొడ్డిపట్ల సోమన్నదొర,గ్రంది సుబ్రహ్మణ్యం లు బలరాముడు,భరతమాత,దత్తోపంత్ ఠేంగ్డేజీ ల చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా మాట్లాడుతూ రైతు పండించనిదే మనుగడ లేదని రైతులు అంతా సంఘటితం కావాలని కోరారు. జువ్వల చినబాబు మాట్లాడుతూ గుండుసూది తయారు చేసే వారు కూడా వారి రేటు వాళ్లే నిర్ణయించుకుంటున్నారని కానీ రైతుకు మాత్రం ఆ అవకాశం లేదని ఇది చాలా అన్యాయమని రైతుల పండించిన పంటకు రైతులే రేటు నిర్ణయించుకునే అధికారం లేదని ఆవేదన చెందారు. చేబ్రోలు బాబూరావు మాట్లాడుతూ వ్యవసాయం చేసే యువకులకు ఎవరూ ఆడపిల్లను ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పెదిరెడ్ల గంగారావు,రామకుర్తి రాజుబాబు,జువ్వల దొరబాబు,గొనగాని గోపి,కోనేటి రాజుబాబు,దెందుకూరి జగ్గుబాబు,బొల్లు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో 25 నుంచి 29వరకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**చిలకలూరిపేట మార్చి 05 (అఖండ భూమి న్యూస్ ):** స్థానిక నారాయణ స్కూల్ బ్రాంచ్ నందు 25నుంచి 29వరకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజుల పాటు విద్యార్థులు వారి ప్రాముఖ్యతను, అభ్యస ప్రగతిని తల్లిదండ్రులు ముందోశీచి, ఆత్మ విశ్వాసం తో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితి గా



పల్నాడు జిల్లా ఏజిఎమ్ వై. లక్ష్మణ్ రెడ్డి, జెడ్ సివో గౌసియా హాజరై విద్యార్థులు ను అభినందించారు. ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శేషగిరిరావు అధ్యక్షత వహించి, ఎస్.ఎల్.సి.ప్రాముఖ్యతను వివరించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ నాగవర్ధని పాల్గొని విద్యార్థులు ను ప్రోత్సాహకాలు అందజేశారు. ఎస్.ఎల్.సి. కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ ప్రాజెక్టులను అసైన్ మెంట్లు మోడల్స్ మరియు వివిధ క్రియేటివ్ వర్క్ ను స్వయంగా వివరించి తల్లిదండ్రులు కు తన అభ్యస స్థాయిని తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లో ఆత్మవిశ్వాసం కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## నందవరం గ్రామంలో 80 జివాలు మృతి



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు (అఖండ భూమి 5/మార్చి) న్యూస్:** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో 80 జీవాలు మృతి చెందాయి బేతంచర్ల మండలం బుగ్గనిపల్లె కు చెందిన నాగేష్ మరియు ఆంజనేయులు తమ గొర్రెలను మేత కోసం నందవరం కు తీసుకొచ్చారు నందవరం, చెరువుపల్లె గ్రామల మధ్యలో గుంతలో నీరు త్రాగడానికి వెళ్ళిన గొర్రెలు ఒక్కసారిగా ఒక్కదాని పై ఒకటి గుంతలో పడి 80 జీవాలు మృతి చెందాయి మాకు 8 లక్షల పైన నష్టం వాటిల్లింది మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ఏపిఎఫ్ఆర్ త్వరిత గతిన పూర్తి చెయ్యాలి

మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ వెల్లడి




**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో ఉన్న రైతులు తమ భూమి వివరాలను సర్వే నెంబర్ తో సహా వేసే పంటల సాగు వంటివి ఆయా సచివాలయంలో త్వరిత గతిన నమోదు కార్యక్రమం పూర్తి చేసుకోవాలని కొయ్యూరు మండల వ్యవసాయధికారి రాంప్రసాద్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఏ ఏ ఒ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పలు రకాల విత్తనాలు, ఎరువులు ఇతర రాయితీలు పొందగోరే రైతులు పొందేందుకు అసవరమైన తమ భూమి వివరాలను విధిగా నమోదు చేసుకునే ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని కోరారు. మండలంలో ఇంకా 4 వేల మంది రైతులు భూముల వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం అందించే పిఎంకిషన్, సిడ్,ఎరువులు, యంత్ర పరికరాలు సబ్సిడీ పొందాలంటే ఏపిఎఫ్ ఆర్ నమోదు తప్పని సరిగా ఉండాలని ఏ ఒ రాం ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో పలువురు ఏ ఏ ఓ లు పాల్గొన్నారు.

## రాచపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మార్చి 5):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ప్రత్తిపాడు ఐసిడిఎస్ పరిధిలోని రాచపల్లి గ్రామంలో మహిళా అభివృద్ధి,సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ పి.పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలకు రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు,హక్కుల పట్ల అవగాహన పెంచుకుని అన్ని రంగాల్లో రాణించాలని,బాలికల రక్షణ కోసం ఉన్న ప్రత్యేక చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. అనంతరం రాచపల్లి పీహెచ్‌సీ డాక్టర్ గీతాసుధ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని,పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ చక్రవేణి అంగన్‌వాడీ సేవల గురించి వివరించగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వైభవంగా ముగిసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి 8వ వార్షికోత్సవ వేడుకలు


ఆలయం వద్ద భారీ అన్నదానం





**కిర్లంపూడి, (అఖండభూమి న్యూస్ మార్చి 5):** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేయున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఎనిమిదో కళ్యాణ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ముగిసాయి. స్వామివారి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు,జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,ఆలయ కమిటీ సభ్యుల మాట్లాడుతూ స్వామివారి కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు,ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాముల వీరబాబు,శరకణం భద్రం,వేగి రామకృష్ణ,పాముల చంటిబాబు,పెంటకోట శ్రీరాములు,మళ్ల నాగు,నక్కా అప్పలరాజు,శరకణం తాతాజీ,గౌతు చిన్నా,యల్లపు నానాజీ,బొడ్డేటి గణపతి,లంక మూర్తి,నైదాన బాబ్జి,సంగన వెంకటేశ్వరరావు,మద్దాల రాంబాబు,కాళ్ళ పొలారావు పలువురు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ ను కలసి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేత




**పత్తికొండ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్డిఓ కొండ య్యకు బిజెపి జిల్లా అధికార ప్రతి నిధి హోసూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో హో సూరు నుండి మొలగవల్లి కొట్టాల రోడ్డు ధ్వంసం అయిన సంఘటనపై బి జెపి నాయకులతో కలిసి వినతి పత్రం గురు వారం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడి ప్రాంత రైతులను గ్రామాల ప్రజలను దృ ష్టిలో ఉంచుకొని పత్తికొండ మండలం హోసూరు గ్రామం నుండి ఆలూరు తా లూకా హరిజన కొట్టాల,మొలగవల్లి, కు రువ కొట్టాల,ఈ గ్రామాల ప్రజలు రైతు లు,పాద చారులు,వాహనదారు ఇబ్బం దులు చూసి ప్రభుత్వం,ఆర్అండ్ బి. అ ధికారులు 7.50 కోట్ల రూపాయలతో ఇంటర్నల్ తారు రోడ్డు మంజూరు చేసి రోడ్డు వేయడం జరిగినది. ఈ రోడ్డు పూ ర్తిగా నల్లరేగడిలో వేసిన రోడ్డు. ఈ రోడ్డు పై గాలి మరల వాహనాలు,అతి భారీ కంకర,ఇసుక,లారీలు అర్ధరాత్రి పూట తిరగడం వలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతున్నది. ధ్వంసం అయిన రోడ్డును గాలి మరల కాంట్రాక్టర్ను , విద్యుత్ లైన్ కాంట్రాక్టర్లను,ద్వారా మీరు రోడ్డు వే యించగలరని కోరుచున్నాము. ఈ రోడ్ వర్షాకాలం పూర్తిగ ధ్వంసం అయి విధం గా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారు. కా బట్టి పై అధికారులు స్పందించి తగు చ ర్యలు చేపట్టాలని భారతీయ జనతా పా ర్టీ నాయకులు,గ్రామాల ప్రజలు కోరారు ఈ ఇంటర్నల్ రోడ్డు ప్రజలకు అనుకూల మైనది. అధికారులు స్పందించకపోతే హోసూరు,మొలగ వెల్లి,హరిజన కొట్టా ల, కురువ కొట్టాల, గ్రామల ప్రజలు ఆ భారీ వాహనాలను అడ్డుకుంటామని కో రుచున్నాము. ఈ కార్యక్రమంలో అసెం బ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పూనా మల్లికార్జున, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండి మల్లి కార్జున, కిషన్ మోర్చా మాజీ జిల్లా కా ర్యదర్శి కే సురేంద్ర, జిల్లా కార్యవర్గ స భ్యులు శ్రీధర్ గౌడ్,మండల ప్రధాన కా ర్యదర్శి వీరేష్,రామాంజనేయులు, తది తరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారికత వారోత్సవాలు

మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విమెన్ స్టూడెంట్స్ సంయుక్త వాకథన్ ర్యాలీ నిర్వహణ.




**రాజమహేంద్రవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డిజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్త ఐ.పీ.ఎస్., గారి ఆదేశాలు మేరకు, జిల్లా ఎస్పి శ్రీ డి నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., సూచనలతో మార్చి 8 వ తేదీన జరుపుకోనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మహిళా సాధికారికత వారోత్సవాలలో భాగంగా ఈ రోజు అనగా ది. 05.02.2026 తేదీన డి.ఎస్.పి( మహిళా పోలీస్ స్టేషన్) శ్రీమతి సుభద్రమ్మ, ఇన్స్పెక్టర్ (మహిళా పోలీస్ స్టేషన్) శ్రీమతి కే. మంగాదేవి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ నుంచి బయలుదేరి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, గోకవరం బస్టాండ్ మీదుగా దేవి చౌక్ వరకు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విమెన్ స్టూడెంట్స్ సంయుక్త వాకథన్ ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి గారు మాట్లాడుతూ... మహిళల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. అదేవిదంగా కష్టపడి చదివి ప్రయోజకులు ఆయనప్పుడే సమాజంలో మహిళలకు ఆర్థిక స్వలంభనంతో గౌరవ మర్యాద లు దక్కుతాయి అని చైతన్య పరిచారు. మహిళల రక్షణకవచం “శక్తి” యాప్ అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన శక్తి యాప్ ప్రతి మహిళ తప్పక డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు, శక్తీ బృందాలచే జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, రైల్వే స్టేషన్స్, పార్కులు, కళాశాలలు, దుకాణాలు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళ పోలీసు అధికారులు సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి



**యర్రగొండపాలెం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం బోయలపల్లి అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ లు పద్మజ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాబోయే జాతీయ మహిళా దినోత్సవం రోజు ను పురస్కరించుకొని మిషన్ శక్తి 20 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా బోయల పల్లి అంగన్వాడీ కేంద్రానికి వచ్చినట్లు వివరించారు. గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలతో సమావేశం నిర్వహించారు. సమాజంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ యు డబ్ల్యు వెంకటలక్ష్మి, కుమారి, సుజాత,ప్రభావతి,ఈశ్వరమ్మ, గర్భవతులు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి హుండీ లెక్కింపు.....



**బేతంచర్ల మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం నందు బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమం ఆలయ ఉప కమిషన్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం రామాంజనేయులు, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి .రమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో భాగంగా నగదు 52 లక్షల ,19, వేల 831 రూపాయలు, బంగారం 7 గ్రాముల 210 మిల్లీగ్రాములు, వెండి 621 గ్రాముల 320 మిల్లీగ్రాములు వచ్చాయని, అలాగే నిత్య అన్నదాన సత్రం హుండీ లెక్కించగా 49వేల 145 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు పురోహితులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బందికి అవగాహన సదస్సు




**ఐ. పోలవరం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 20 రోజుల ప్రణాళికలో భాగంగాఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మమ్మిడివరం వారి ఆధ్వర్యంలో ఐ. పోలవరం మండల కేంద్రంలో గల మహిళ సమాఖ్య కేంద్రము నందు రుణమేల బ్యాంకర్ల అవుట్ రిచ్ మరియు ఆర్థిక సాక్షరత కొరకు శిక్షణ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమమునకు ఏ పి ఎం బాల రమాకాంత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమము నందు ఐసిడిఎస్ ఐ.పోలవరం మండలం విస్తరణ అధికారులు యువజన సంఘాలు డ్వాక్రా మహిళలు అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమమును ఉద్దేశించి ఏపిఎం బాల రమాకాంత్ మాట్లాడుతూ స్వసక్తితో ఆర్థికంగా ఎదుగుటకు జూట్ బ్యాగ్స్ తయారు చేయుటలో శిక్షణ ఇప్పిస్తామని, ఎంబ్రాయిడరీ వర్క్స్ చేసుకొనుటకు అవసరమగు కుట్టు మిషన్లు కొరకు బ్యాంకు నుండి తక్కువ వడ్డీకి రుణాలు అందచేస్తామని తద్వారా మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందుటకు మంచి అవకాశం కలదని పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి కొరకు అవసరమగు రుణమును బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు స్వయం ఉపాధి కొరకు అవసరమగు రుణమును బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి ఇప్పించే విధంగా చర్య తీసుకుంటామని తెలియజేశారు.

# లెంకలపల్లిలో తీరిన మంచి నీటి కష్టాలు : నూతన మోటార్‌ను ప్రారంభించిన సర్పంచ్ పద్మ...!



**మర్రిగూడెం మండలం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామం 4వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారమైంది,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన నూతన మోటార్‌ను గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ-వెంకటయ్య గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వార్డు ప్రజల నీటి అవసరాలను గుర్తించి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మోటార్‌ను మంజూరు చేశారని తెలిపారు. వెంటనే మోటార్‌ను అమర్చి, ప్రజలకు నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిరంతరం సహకరిస్తున్నారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేతరి శంకర్, వార్డు సభ్యులు కల్మర కల్పన, ఝాన్సీ రాణి, నరసింహ, గ్రామ ముఖ్య నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# వ్యాయామం చేస్తూ గుండెపోటుతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



**హైదరాబాద్ మార్చి 5. (అఖండభూమి న్యూస్):** వ్యాయామం చేస్తూ ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఘటన హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో చోటుచేసుకుంది. జిమ్ సిబ్బంది కథనం ప్రకారం ఖమ్మం జిల్లాకు చెందిన నాగండ్ల అనిల్ చౌదరి (36) హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. రోజూలాగే బుధవారం సాయంత్రం జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో ఉన్న ఏసిబో జిమ్ కు వ్యాయామం కోసం వెళ్లారు. కాసేపు వర్కౌట్స్ చేసిన తర్వాత అనిల్ చౌదరి వాష్‌రూమ్‌కు వెళ్లారు. అయితే అక్కడ ఒక్కసారిగా స్పృహతప్పి కుప్ప కూలిపోయారు. గమనించిన జిమ్ సిబ్బంది, తోటి సభ్యులు వెంటనే ఆయనకు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం అనిల్‌ను పరీక్షించిన వైద్యులు, ఆయన అప్పటికే తీవ్రమైన గుండెపోటుతో మరణించారని నిర్ధారించారు.

# రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న : కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!



**హైదరాబాద్ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయనున్న అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి లకు మద్దతు తెలిపారు,మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,హైదరాబాద్ లోని అసెంబ్లీ ఆవరణలో అభిషేక్ మను సింగ్వి, వేం నరేందర్ రెడ్డి కలిసి వారికి మద్దతుగా నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన బండ్రు



**ఆలేరు మార్చి 5. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జిఎంఆర్ ఏరియాలో గురువారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం సాక్షితో జరిగిన వివాహ మహోత్సవానికి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు....

## నేటి సమాజంలో ప్రతి ఇంట్లోనూ కనిపిస్తోంది

# మొబైల్ వ్యసనం: పిల్లల భవిష్యత్తుకు పెనుముప్పు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నేటి కాలంలో పిల్లలు సరిగ్గా చదవకపోవడం, ఎప్పుడూ చేతిలో మొబైల్ పట్టుకుని ఉండటం అనేది ప్రతి తల్లిదండ్రుల ఆవేదన. అయితే, ఇది కేవలం మాటలతో సరిదిద్దే విషయం కాదు. దీని వెనుక లోతైన మెదడు పనితీరు (చీవబత్ఝుశ్రీ ౯ూష్ట్రఝుఎం) దాగి ఉంది

1. తల్లిదండ్రులే మొదటి రోల్ మోడల్స్

పిల్లలు మీరు చెప్పే మాటల కంటే, మీరు చేసే పనులనే ఎక్కువగా గమనిస్తారు. మీరు రోజంతా మొబైల్‌లో ఉంటూ పిల్లలను చదువుకోమంటే అది సాధ్యం కాదు.

పరిష్కారం: ఇంట్లో కనీసం రాత్రిపూట ఒక గంటను "నో గ్యాడ్జెట్ అవర్" (చీశీ +ఛుఎస్త్రవ్ ఎశీబతీ) గా ప్రకటించండి. ఆ సమయంలో అందరూ మొబైల్స్ పక్కన పెట్టి మాట్లాడుకోవాలి


2. బ్రెయిన్ రీ-వైరింగ్ (దీతీఝుఎఱఅస్త్ర చీవబత్ఝుశ్రీ ౯ూష్ట్రఝుఎం)

మొబైల్ వాడకం వల్ల పిల్లల మెదడులో డోపమైన్ అనే రసాయనం విడుదలవుతుంది, ఇది వారికి అలవాటుగా మారి వ్యసనంగా మారుతుంది. దీనిని మార్చడానికి మెదడులోని పాత అలవాట్ల మార్గాలను (చీవబత్ఝుశ్రీ ౯ూష్ట్రఝుఎం) బ్రేక్ చేయాలి.

పరిష్కారం: ఫోన్ స్థానంలో ఇతర ఆసక్తికరమైన పనులు (ప్తూఎంఱఝుశ్రీ +ఛుఎవం, ఐత్ఝుఙఱఅస్త్ర, ౯శీతీవ్వశ్రీశ్రీఱఅస్త్ర) ప్రవేశపెట్టాలి. వారి మెదడుకు మొబైల్ కంటే మెరుగైన ఉత్సాహం ఇతర పనుల్లో దొరికేలా చేయాలి.

**3. క్వాలిటీ టైమ్ (ఉఝుశ్రీఱ్‌ఎ ౨ఱఎవ)**

పిల్లలు ఒంటరిగా ఫీల్ అయినప్పుడే ఎక్కువగా ఫోన్ వైపు




మొగ్గు చూపుతారు. తల్లిదండ్రులు వారితో కలిసి ఆడుకోవడం లేదా వారి సమస్యలను వినడం వల్ల వారి మానసిక స్థితి మెరుగుపడుతుంది

4. చదువుపై ఆసక్తి ఎలా పెంచాలి?

చదువును ఒక శిక్షగా కాకుండా, ఒక సరదా ప్రక్రియగా మార్చాలి.

పిల్లల గ్రేడ్ల కంటే, వారు నేర్చుకునే విషయంపై దృష్టి పెట్టండి.

ప్రతి చిన్న విజయాన్ని అభినందించండి.

5. నిపుణుల సలహా ఎప్పుడు అవసరం?

ఒకవేళ మీ పిల్లలు మొబైల్ లేకపోతే విపరీతమైన కోపానికి గురవుతున్నా, లేదా పూర్తిగా చదువుపై దృష్టి కోల్పోయినా.. కేవలం మాటలతో అది సెట్ కాదు. అప్పుడు 'వైబ్రేటింగ్ హార్ట్స్' వంటి సంస్థల ద్వారా డీప్ లెవెల్ కౌన్సెలింగ్ తీసుకోవడం ఉత్తమం.

# శాంతి సమరాజ్యమే మనందరి లక్ష్యం

### మన దేశం, మనం ప్రపంచంలో ఒక్కరమే....

### యుద్ధం చేయని దేశాలు....

**ఆలేరు మార్చి 5. (అఖండభూమి న్యూస్):** యుద్ధం అనేది ఏ దేశ ఎదుగుదలకు మంచిది కాదు. కానీ ఇటీవల కాలంలో వివిధ దేశాల మధ్య చిన్న చిన్న కాపాల వల్ల కూడా భీకరమైన డాడ్ దాడులు జరుగుతున్నాయి. యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇప్పుడు అమెరికా తో కలిసి ఇజ్రాయిల్ దేశాలు ఇరాక్ దేశాల మధ్య భీకరమైన యుద్ధం జరుగుతుంది. ఈ యుద్ధంలో సామాన్యులు సైతం బలవుతున్నారనేది అందరికీ తెలిసిందే. చరిత్రలో అనేక దేశాలు చాలాసార్లు యుద్ధాలలో పాల్గొన్నాయి. ఇటీవల ఐదు దేశాలు మాత్రం ఇప్పటివరకు ఒక్క యుద్ధంలో కూడా లేదు. ఆయా దేశాలు శాంతిని ప్రకటిస్తూ, శాంతివంతమైన జీవితాన్ని గడుపుతున్నాయి. ఆదేశాలు ఏంటి అనేది ఇక్కడ తెలుసుకుందాం. మొదటిది శాన్ మరినో ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన రిపబ్లిక్ దేశం. ఒక్కసారి కూడా యుద్ధం చేయను దేశాల జాబితాలో అది అగ్రస్థానంలో ఉంది. నాలుగవ శతాబ్దంలో స్థాపించబడిన ఈ దేశ విస్తీర్ణం 61.2 చదరపు కిలోమీటర్లు మాత్రమే. ఇక్కడ జనాభా 40 వేల కంటే తక్కువే. శతాబ్దాలుగా ఈ దేశం తటస్థ వైఖరి కొనసాగిస్తూ వస్తుంది. రెండవది వాటికన్ సిటీ ఈ దేశాన్ని శాంతి, దైవానికి ప్రతికగా చెబుతారు. అందుకే ఈ దేశాన్ని యుద్ధానికి (వార్) హింసకు దూరంగా ఉంటూ వస్తుంది. రోమ్ నగరంలో ప్రత్యేకంగా





ఉంటుంది. రోమన్ కదలిక్ చర్చికి కేంద్రంగా ఉన్న ఈ నగరానికి అక్కడి పోపు దశ దిశ నిర్దేశం చేస్తారు. ఆయన శాంతిని ప్రచారం చేయడం వలన వాటికన్ సిటీ చరిత్రలో ఈనాడు యుద్ధం వైపు అడుగులు వేయకుండా ప్రశాంతంగా ఉంది. మూడవది కోస్టారికా 1949లో ఈ దేశంలో అంతర్యుద్ధం జరిగింది. ఆయుధం తర్వాత ఈ దేశం తమ సైన్యాన్ని రద్దు చేసింది. అప్పటినుంచి ఈ దేశం తన వనరులను విద్య, ఆరోగ్యం పైన ఎక్కువగా ఖర్చు చేసింది. అలా తమ దేశంలో శాంతిని నెలకొల్పింది ఈ దేశం. అందుకే ఇప్పటివరకు ఈ దేశం నేరుగా యుద్ధంలో పాల్గొనలేదు. నాలుగవది స్విట్జర్లాండ్ ఈ దేశం కూడా ఇప్పటివరకు ఒక్క యుద్ధంలో కూడా నేరుగా పాల్గొనలేదు. కారణం ఏమిటంటే 1815లో పారిస్ ఒప్పందంలో భాగంగా యుద్ధంలో ఎప్పటికీ పాల్గొనకూడదని కఠినమైన నిర్ణయం ఈ దేశం తీసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం స్విట్జర్లాండ్ యుద్ధాలను, దూరంగా ఉంటూ వస్తుంది. కానీ ఈ దేశం తమ రక్షణ కోసం పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసుకుంది. ఐదవది ఐస్లాండ్ ఈ దేశం నాటు వంటి అంతర్జాతీయ సంస్థలలో చురుకైన సభ్యత్వం కలిగి ఉంది. అందుకే ఈ దేశం తటస్థమైన వైఖరిని ఎంచుకోగలిగింది. ఈ దేశం యొక్క ప్రత్యేకమైన నిర్మాణం ఒంటరిగా ఉండటం అనేది యుద్ధాలకు దూరంగా ఉండేలా చేసింది. అందుకే ఈ దేశం ఇప్పటివరకు ఒక్క యుద్ధంలో కూడా పాల్గొనలేదు. ఇలా ఈ దేశాలు తటస్థమైన వైఖరిని ఏర్పరచుకొని, యుద్ధాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని సాగిస్తున్నాయి. ఈ దేశాలను ఆదర్శంగా తీసుకొని తమ స్వార్థం కోసం ఇతర దేశాలపై విధానాలకు దేశాల ప్రజలు తిరగబడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. యుద్ధంతో సాధించేది ఏదీ, అనేది జగమెరిగిన సత్యం.....

# స్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**యాదగిరిగుట్ట మార్చి 5. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే కారింగుల స్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతిలు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కారింగుల స్వామి మరణించిన విషయం తెలుసుకున్న వారు పార్టీ నాయకులతో కలిసి, స్వామి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా ఉద్యమాల కోసం ఆయన చేసిన కృషిని వివరించారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వామి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటే ఎంతటి విద్యావంతుడైన సామాన్య జీవితం గడపాల్సిందే



**ఆలేరు మార్చి 5. (అఖండభూమి న్యూస్):** వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోకుంటే చదువులో ఎంతటి ఉత్తీర్ణుడైన సాధారణ జీవితం గడపాల్సిందే. అందుకు ఉదాహరణనే ఒక వ్యక్తి రాపిడో రైడ్ బుక్ చేసుకున్న సమయంలో రాపిడో రైడర్ గా వచ్చిన వ్యక్తి ఒకప్పటి తన మిత్రుడు చందన్ అని, చిన్నప్పుడు చదువుల్లో అందరికంటే ఉత్త సాధించిన చందనే ఇప్పటికి రాపిడో నడుపుతూ జీవించడం చూస్తే తోటి సహచరుడు ఆశ్చర్యానికి గురయ్యారు. చదువుకు జీవితానికి మధ్య సంబంధం లేదని చెప్పడానికి రాపిడో రైడర్ జీవితమే ఉదాహరణ. చదువుల్లో రాణించిన అంతమాత్రాన జీవితంలో గెలిచి, గొప్ప స్థానానికి వెళతామనే గ్యారంటీ లేదు. చదువుల్లో రాణించేవారు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుంటే వెనకబడిన సంఘటనలో అనేకం ఉన్నాయి, ఆకోవలోనిదే చందన్ జీవితం. తమ జీవితాలను మార్కులు, ర్యాంకులు నిర్ణయించలేవని చెప్పడానికి ఈ సంఘటన ఉదాహరణ అని పలువురు అనుకుంటున్నారు....

# పలు వివాహాలలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే.....







**ఆలేరు మార్చి 5 .(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు సాయి కిరణ్ గౌడ్ వివాహ వేడుకలు గురువారం నాడు జరిగాయి. మీ వివాహ వేడుకలలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మోటాకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కాటిక క్రాంతి కుమార్ సోదరి వివాహ వేడుకలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కథనంతా మొతకొండూర్ మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన దడిగే ఐలయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# రాజ్యాధికారం లేని కులము కనుమరుగు

### ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి అబ్రబోయిన స్వామి ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 5 ( అఖండ భూమి న్యూస్);** రాజ్యాధికారం సాధించని సామాజిక వర్గం కనుమరుగవుతుందని ముదిరాజ్ రాష్ట్ర సంఘం కార్యదర్శి అబ్రబోయిన స్వామి అన్నారు. గురువారం దోమకొండ మండలం సంగమేశ్వర గ్రామంలో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులు ఎన్నడూ లేని విధంగా మెరుగైన ఫలితాలు సాధించి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారని తెలిపారు. ముదిరాజులు సమస్యలు పరిష్కరించుకుంటూ పోరాడితేనే ఆర్థిక సామాజిక రాజకీయ మనుగడ సాధ్యమని అన్నారు ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు కృష్ణమూర్తి గ్రేట్ కుమార్ గరిగంటి భూపాల్ గరిగంటి స్వామి ఆకుల స్వామి నేల బాలయ్య గరిగంటి స్వామి గరిగంటి నర్సింలు పాండు అధ్యక్షులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రభుత్వ సలహాదారు చొరవతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల జోరు



**మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డిలు అన్నారు. గురువారం దోమకొండలోని మెంగని వజ్రమ్మ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా. గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆమెకు మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ బట్టలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో దోమకొండ మండలంలో ఇప్పటివరకు 444 ఇల్లు మంజూరు కాగా, 406 మంది లబ్ధిదారులు మార్కవుట్ చేసుకున్నారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 282 బేస్మేట్, 164 లెంటల్ లెవల్, 110 స్లాబ్, పూర్తి స్థాయిలో ఐదు నిర్మాణాలు జరిగాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరూ ఇల్లు నిర్మించుకోవటానికి సంతోషంగా ముందుకొస్తున్నారని తెలిపారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే తాము ఇల్లు నిర్మించుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. గృహప్రవేశ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు శ్రీనివాస్. నర్సారెడ్డి. సీతారాం మధు, సుధాకర్ యాదవ్. శమీ. కలీం. అబ్రమైన రాజు. పిన్నెం రామచంద్రం. నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఎన్నికలలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలి....

### కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి లేక రాసిన మంద కృష్ణ....



**హైదరాబాద్ మార్చి 5. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం నుండి జరగనున్న రెండు రాజ్యసభ స్థానాలలో ఒక స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి లిఖితపూర్వక ఉత్తరాన్ని పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి భక్తి కాబోతున్న రాజ్యసభ స్థానాలలో ఒక స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాలలో మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు చెప్పాలని నిలదీశారు. తెలంగాణ నుండి పార్లమెంటులో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించేందుకు ప్రస్తుతం జరగనున్న రాజ్యసభ స్థానాలలో ఒక స్థానాన్ని అయినా మాదిగలకు అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.....

# తుమ్మలపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం...!

భక్తిపారవశ్యంలో మునిగితేలిన భక్తజనం

**చండూరు మండలం. మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తుమ్మలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గుట్టపైన కొలువైన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది..బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం నిర్వహించిన విమాన రథోత్సవం నేత్రపర్వంగా సాగింది..శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు ఉత్సవాల్లో భాగంగా ఆలయ వంశపారంపర్య అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజామునే ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించారు..అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, మహా మంగళ హారతిని సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో



భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు..వైభవంగా రథోత్సవం ఆలయ ప్రాంగణం నుండి ప్రారంభమైన రథోత్సవం తిరువీధుల్లో సాగింది. "ఓం నమః శివాయ" అనే శంఖారావాల మధ్య, మేళతాళాలు, మంగళ వాయిద్యాల వేదికగా రథం ముందుకు కదిలింది. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా భక్తులు పోటీపడి స్వామివారి రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు..ముఖ్య అతిథులు - నిర్వాహకులు ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య-రామలింగారెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు కారువంగా నరసింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ తమ పర్యవేక్షణలో ఉత్సవాలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మరియు పరిసర గ్రామాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు..

## రికార్డెడ్ సీసీ కెమెరాలను తొలగిస్తారా

-సీసీలతో సిబ్బందికి ఇబ్బందే..

-నూతన చైర్ పర్సన్ కు సీసీల సవాల్..

-తొలగిస్తారా-సర్దుకుంటారా..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దోషులను త్వరగా పట్టుకోవచ్చని మంచి కోసం పోలీసు శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇక్కడ విషయమేంటంటే




మున్సిపల్ కార్యాలయంలో రికార్డెడ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని గతంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మున్సిపాల్ కార్యాలయానికి వచ్చి మండిపడ్డారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఆర్డీఓ ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో లేని సిసి కెమెరాలు ఆర్మూర్ మున్సిపాలిటీలో మాత్రమే ఇందుకు ఏర్పాటు చేయవలసి వచ్చిందని ప్రశ్నించారు. రికార్డెడ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తో కార్యాలయం సిబ్బంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. ఈ సి సి కెమెరాలు ఎన్నో విమర్శలకు దారితీస్తున్నాయి. రికార్డెడ్ సీసీ కెమెరాలను ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి కరప్టెడ్ కెమెరాలుగా మార్చుకున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. సీసీ కెమెరాల పై బిజెపి నాయకులు అనేక సార్లు విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ గోనె లహరి రఘుకు సీసీ కెమెరాల సమస్య సవాల్ గా మారింది. రికార్డెడ్ సీసీ కెమెరాలను తొలగిస్తారా, విమర్శల పాలవుతారా. సీసీ కెమెరాలను తొలగిస్తే రాజకీయ నాయకుల విమర్శలు ఉండవని కార్యాలయం సిబ్బంది, పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి 'డ్రైవరన్నల' అండ : రూ. 20 వేల ఆర్థిక సాయం...!



**చండూరు మండలం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలం ఇదికూడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్, దివంగత ఇరిగి వెంకన్న కుటుంబానికి తోటి డ్రైవర్లు అండగా నిలిచారు..కొద్ది కాలం క్రితం వెంకన్న అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గమనించిన బంగారిగడ్డ డ్రైవర్ల సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు..తమ వంతు సాయంగా సేకరించిన రూ. 20,000 (ఇరవై వేల రూపాయల) నగదును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు..కష్టాల్లో ఉన్న తోటి డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఈ చిన్నపాటి సాయం చేశామని వారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఇరిగి శ్రవణ్ కుమార్, ఆది సైదులు, ఇరిగి ప్రేమ్ కుమార్, రవి మరియు ఇతర డ్రైవర్లు పాల్గొన్నారు,డ్రైవరన్నల ఉదారతను గ్రామస్తులు అభినందించారు..

## మురుగు కాల్వల వ్యవస్థను పరిశీలించి, తక్షణ పరిష్కారం కోసం మున్సిపల్ సిబ్బందిని ఆదేశించిన కౌన్సిలర్ జ్యోతి

**జనగామ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల మూడో వార్డులో గల బాలాజీ నగర్, సంపత్ ఆర్ట్ వీధి, కోటిరత్న హాస్పిటల్, 100 కొబ్బరికాయల, ఎస్ వి లాడ్జ్, రాజమౌళి హాస్పిటల్ వెనకవైపు, బత్తిని చుక్కయ్య, ముస్లిం ఇంటి వైపు, ఆర్ పి రేవతి ఇంటి సమీపం, నూతన అపార్ట్మెంట్



ఏరియా వీధులలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలను గురువారం నాడు స్థానిక కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ ఎస్సై రోడ్డు కుమార్, మున్సిపల్ అధికారి నిఖిల్ రెడ్డి లతో మాట్లాడుతూ తక్షణమే సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. మురుగు కాలువల వ్యవస్థ క్రమబద్ధీకరించి, ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, వాతావరణం కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి, కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, సీనియర్ నాయకులు కోటా నాయక్, గుంటుక దామోదర్ రెడ్డి, సిపిఎం నాయకులు బూడిది రవీందర్, మల్లెపల్లి వాణి, శాఖ కార్యదర్శి గుండు సురేష్, ఎండి నజీమా, వార్డు జవాన్ ఎల్లేష్, కాలనీవాసులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, నగేష్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టు స్థిరీకరించాలి....

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరిన ఎంపీ చామల....



**ఆలేరు మార్చి 5. (అఖండభూమి న్యూస్):** సిద్దిపేట జిల్లా పరిధిలోని రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి డి 10 కెనాల్ నుండి జనగామ నియోజకవర్గంలోని కొమరవెల్లి మండలంలోని తపాస్పల్లి రిజర్వాయర్ డి3 కెనాల్ పరిధిలో ఉన్న ఆయకట్టును స్థిరీకరణ చేసి, దూల్మిట్ట, చేర్యాల మండలాల పరిధిలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు, జాలపల్లి, లింగాల పూర్, ధూల్మిట్ట గ్రామాల పరిధిలోని సుమారు 7వేల ఎకరాలకు రంగనాయక సాగర్ డి కెనాల్ కింద స్థిరీకరించారని కోరుతూ గురువారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి, వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.....

## నేడే తుమ్మలపల్లిలో శ్రీ రామలింగేశ్వర స్వామి అగ్నిగుండాల మహోత్సవం...!




**భక్తి పారవశ్యం చండూరు మండలం మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలం తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర)భక్తులందరూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి అగ్ని గుండాల మహోత్సవం నేడు అత్యంత వైభవంగా జరగనుంది..ఏటా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ వేడుకకు ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది..అగ్ని గుండ ప్రవేశం: స్వామివారిపై అపారమైన నమ్మకంతో భక్తులు నిప్పుల గుండంపై నడుస్తూ తమ మొక్కులను తీర్చుకోనున్నారు. ఈ దృశ్యం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భక్తి పారవశ్యంలో ముంచెత్తుతుంది..ప్రత్యేక పూజలు: తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు మరియు విశేష అలంకరణలు నిర్వహించబడుతున్నాయి.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** అగ్ని గుండాల సందర్భంగా రాత్రి వేళ భజనలు, కోలాటాలు మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**భక్తుల రద్దీ:** పరిసర ప్రాంతాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, కమిటీ వారు భారీ ఏర్పాట్లు చేశారు,హర హర మహాదేవ! శంభో శంకర! ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని, ఆ పరమశివుని కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ వారు కోరుతున్నారు..

## గ్రామ భవిష్యత్తు కోసం మద్యపానంపై కఠిన చర్యలు

మద్యపాన నిషేధం కోసం పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేసిన సర్పంచ్ చౌలం కేశవరావు, ఉపసర్పంచ్ ఈసం కోటేశ్వరరావు మరియు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**కరకగూడెం, మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ పోలీసు అధికారులకు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ చౌలం



కేశవరావు,ఉపసర్పంచ్ ఈసం కోటేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో పెరుగుతున్న మద్యపాన ప్రభావం వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు మరియు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశంలో మద్యపాన నిషేధంపై తీర్మానం చేయబడినట్లు తెలిపారు.గ్రామ పరిధిలో ఎవరైనా మద్యం విక్రయం లేదా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారికి రూ.25,000/- జరిమానా విధించాలని తీర్మానించామని వెల్లడించారు.అదేవిధంగా,మద్యం అక్రమ విక్రయాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించి పట్టించేందుకు సహకరించిన వారికి ప్రోత్సాహకంగా రూ.2,000/- నగదు బహుమతి అందజేయాలని నిర్ణయించామని తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకొని,యువత భవిష్యత్తు దృష్ట్యా మద్యపానాన్ని పూర్తిగా అరికట్టాలని వారు పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,మహిళలు, నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని.....

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు....

**రామన్నపేట మార్చి 5. (అఖండభూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, గ్రామీణ పేదలను ఉపాధికి దూరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్యలు ఆరోపించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎంపీడీవో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి, ప్రస్తుత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించి, కూలీలకు కనీస వేతనాన్ని 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని సమూలంగా మార్పు చేసి, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధిని అందించి, ఆర్థిక వెసులుబాటు కల్పించే బాధ్యత నుంచి తప్పించుకోవడం కోసమే పేరు మారుస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం కోట్లాది గ్రామీణ పేదలకు జీవించే హక్కు, బతికే ఆధారం, కొనుగోలు శక్తి ఇచ్చిందని గుర్తు చేశారు. కొత్త చట్టంలో హక్కులు, హామీలు, భద్రతలు లేవని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల కోసం నూతన పథకాన్ని తీసుకువస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. పాత చట్టం ప్రజలకు ఉపయోగపడితే మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టం గ్రామీణ ధనిక వర్గాలకు, భూస్వాములకు ఉపయోగపడుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి, ఉపాధి హామీ కార్మికులు ఎండకు ఎండుతూ, నిలువ నీడ లేక, త్రాగడానికి నీళ్లు లేక, చేసిన పనికి వారం వారం డబ్బులు రాక, కూలి ఎంత వస్తుందో తెలియక అయోమయంలో ఉన్నారని






వివరించారు. గత సంవత్సరం నుండి పేస్లిప్ సైతం ఇవ్వలేదని గుర్తు చేశారు. జాబ్ కార్డు లో నమోదు చేయరు, ఇదేమని అడిగితే పట్టించుకునే నాథుడే లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఏపీవోలు జిల్లాల్లో పది సంవత్సరాల నుండి ఒకే మండలంలో పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను వారు పట్టించుకునే విధంగా లేరని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలం పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని, అధికారులను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముని పంపుల, దుబ్బాక గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నరసింహ, రైతు సంఘం అధ్యక్షులు బోయిని ఆనంద్, కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్, మధ్యం జిల్లా నాయకులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెల్ల నరసింహాచారి, పందుల హనుమంతు, జంపాల అండాలు, కల్లూరి నగేష్, మాజీ వైస్ ఎంపీపీ నాగాటి ఉపేందర్, మండల నాయకులు ఆమనగంటి నగేష్, ఎండి రషీద్, మహానటి మండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల నాయకులు ఆవనగంటి స్వామి, గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, పల్లె సత్యం, పుట్టల ఉదయ్, కొమ్ము అంజయ్య, తదితరులు పాల్గొన్నారు....

## వధూవరులను ఆశీర్వదించిన మందుల



**మోత్కూర్ మార్చి 5.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కుమారుడు బట్టి సూర్య వివాహం సాక్షితో గురువారం నాడు హైదరాబాదులో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఐశ్వర్య సంపదలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

## ఎర్ర జొన్నను 4500 లకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

-రైతు అల్లూరి గంగారెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎర్ర జొన్న పంటను ప్రభుత్వమే 4500 లకు కొనుగోలు చేయాలని రైతు అల్లూరి గంగారెడ్డి గురువారం డిమాండ్ చేశారు. ఆర్మూర్ డివిజన్లో అత్యధికంగా పండించే ఎర్రజొన్న పంట సాగు విస్తీర్ణం తగ్గిపోయిందని, వాతావరణ పరిస్థితుల కారణంగా పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందన్నారు. కానీ వ్యాపారులు ఈసారి రేటు 3500 కు తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్నారు. గత సంవత్సరం క్వింటాలుకు 3500 నుండి 3850 వరకు ధర పెట్టి కొనుగోలు చేసేవారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎర్రజెండా పంటను క్వింటాలుకు 4500 లకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ







**హైదరాబాద్ మార్చి 5.(అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి గురువారం నాడు హైదరాబాదులోని నాగోల్ లోని ఎస్టిపి ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన మూసి అభివృద్ధిని పరిశీలించారు. ఈవెంట్ విల్లా హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూసి సుందరీకరణ కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. అనంతరం క్యామ మల్లేశం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యులుపొట్టి ఐలయ్య పితృమూర్తి కీర్తిశేషులు పొట్టి పెంటయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని, పెంటయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఆలేరు మార్చి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో మార్చి 7న సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, 8వ వార్డు మున్సిప ల్ కౌన్సిలర్ బొట్ల సంపత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం పట్టణంలోని పోచమ్మ ఆలయం సమీపంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బొట్ల చాణక్య వైద్య బృందం స్పెషలిస్ట్ డాక్టర్లతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ఆలేరు పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## కలెక్టర్ ను శాలువాలతో సన్మానించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు....

**ఆలేరు మార్చి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి మొట్టమొదటిసారిగా ఆలేరు పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీజని బాలమని భాస్కర్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు....

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : మునుగోడు ఎమ్మెల్యే...!



**శంషాబాద్ మార్చి 05 (అఖండ భూమి న్యూస్):** శంషాబాద్ లోని జిఎమ్మార్ అరేనా లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..

## వధూవరులను ఆశీర్వదించిన మంద కృష్ణ

**హైదరాబాద్ మార్చి 5. (అఖండభూమి న్యూస్):** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం సాక్షితో గురువారం నాడు హైదరాబాదులో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....



## వార్డు పరిధిలోని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటా

కౌన్సిలర్ విగ్నేష్....




**భువనగిరి మార్చి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల 22వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ లో గత కొన్ని సంవత్సరాలు నుండి మట్టి, చెత్త పేరుకుపోయి, చెట్లు పెరిగి పాములు తమ నివాసాలలోకి వస్తున్నాయని కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చా వెంటనే మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించినట్లు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ సహకారంతో తక్షణ పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం న్యూ రాంనగర్లోని మంత్ మేస్త్రి నివాసం వద్ద, జెడి షాప్ చౌరస్తా వద్ద నూతన విద్యుత్ విధి దీపాలను ఏర్పాటు చేశారు. కాలనీవాసుల సమస్యల పరిష్కారం కోసం నూతన విద్యుత్ వీధి దీపాలను కోరిన వెంటనే మంజూరు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559